సంపూర్ణ ఆరోగ్యం పొందండి

దురముగల జలహీనతకు, వ్యర్థ గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. పెండ్లి కుందు— పెండ్లి తర్వాత సంప్రదించండి డా. రాయ్, గుప్త రోగముల నివారణ నిపుణులు, గాంధీ నగరం, విజయవాడ— 3. ఫోన్ : 74658

సంప్రతించు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 9.30 వరకు (ఆదివారముకూడా అనుపత్రి పనిచేయును)

ఉదయం

304392

విజయవాడ

సోమవారం

10-6-1974

THE ANDHRA PATRIKA

Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61

సంచిక : 69

పుటలు 4:

వెల : 18 పైసలు



భారత్‌తో పాకిస్తాన్ చర్చలు జరపడమే మంచిది: బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయం

శ్రీ చవాన్ వాషింగ్‌టన్ రాక

వాషింగ్టన్, జూన్ 9: అంతర్జాతీయ ద్రవ్యనిధి కేంద్ర కార్యాలయంలో రేపు సోమవారం నుంచి జరిగే 20 ఆర్థిక సహాయ దేశాల సంఘ సమావేశంలో పాల్గొనేందుకు భారత ఆర్థిక శాఖా మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడకు వచ్చారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి పద్దులని సంస్కరించడానికి పై సంఘం తగు చర్యలను సూచించవలసి వున్నది.

ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ రాబర్ మెక్ నమారాను, అమెరికా ఆర్థికమంత్రిని, అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విట్‌వెన్‌ను శ్రీ చవాన్ కలుసుకొంటారు.

20 దేశాల సంఘం సమావేశం సందర్భంగా వర్తమాన దేశాలు సహా 24 దేశాలకు ప్రాతినిధ్యం వున్న బృందం నేడు సమావేశమవుతోంది. శ్రీ చవాన్ ఈ సమావేశానికి కూడా హాజరవుతారు.

న్యూఢిల్లీ, జూన్ 9: భారతదేశం జరిపిన అణుశక్తి పరీక్షవల్ల భయపడడానికి పాకిస్తాన్‌కు సహేతుకమయిన కారణం వున్నప్పటికీ, మామూలు సంబంధాల పునరుద్ధరణ కోసం భారత్‌తో జరుపవలసిన చర్చలను ఆది (పాకిస్తాన్) రద్దు చేసుకుని వుండవలసిందికాదని బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయపడుతోంది.

లండన్ నుంచి తిరిగి వచ్చిన విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ ఈ విషయాన్ని నేడిక్కడ తెలియజేశారు.

పాకిస్తాన్ భారత్‌తో చర్చలు జరుపడం పాకిస్తాన్ భారత్‌ల ప్రయోజనాలకు, మొత్తం ఉపఖండం ప్రయోజనాలకు మంచిదనే సంగతిని పాకిస్తాన్ రక్షణ విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ అజీజాఅహ్మద్‌కు నచ్చజెప్పగలనని బ్రిటిష్ విదేశాంగ, కామన్వెల్తు వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ డేవిడ్‌ఎన్నాల్స్ తనతో చెప్పారని శ్రీ సురేంద్రపాల్‌సింగ్ వివరించారు.

ముందు అనుకున్న విధంగా భారత్, పాకిస్తాన్‌ల మధ్య చర్చలు జరిగినట్లయితే ప్రయోజనకరమయిన ఫలితం చేకూరి వచ్చునని శ్రీ ఎన్నాల్స్ ఆశిస్తున్నారని ఆయన అన్నారు.

డిగోగార్షియా దీవిలో అమెరికా నౌకా సైమానిక స్థావరం ఏర్పాటుపై తుది నిర్ణయం తీసుకునే ముందు భారత్, శ్రీలంక తదితరహిందూమహాసముద్రప్రాంత దేశాల అభిప్రాయాలను బ్రిటిష్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం యిచ్చి పరిశీలించగలదని కూడా శ్రీ ఎన్నాల్స్ హామీ యిచ్చారని శ్రీ సింగ్ శ్రీ ఎన్నాల్స్ హామీ యిచ్చారని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

హంగరీ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 9: భారత్ తన అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం శాంతియుత ప్రయోజనాలకోసం, ప్రజల ఆర్థిక సంక్షేమం కోసం వినియోగించగలదన్న దృఢాభిప్రాయాన్ని హంగరీ వ్యక్తం చేసింది.

ఢిల్లీలో ఉభయ దేశాల అధికారులమధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలలో హంగరీ అభిప్రాయాన్ని గురించి వ్యక్తం చేయడం జరిగింది.

భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వి. సి. త్రివేది భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు. నిరాయుధీకరణ, అణ్వస్త్రాల నిషేధాన్నికోరే విధానాన్ని భారత్ కొనసాగించగలదని శ్రీ త్రివేది స్పష్టం చేశారు.

హంగరీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన ఉప విదేశాంగమంత్రి శ్రీ పాల్‌రజ భారత్, పాక్, బంగ్లా దేశాల మధ్య ఇటీవల కుదిరిన త్రైపాక్షిక ఒప్పందానికి హర్షం తెలిపారు.



అణు విద్యుత్ కేంద్రాల అభివృద్ధి: డాక్టర్ రామన్న సూచన

బెంగుళూరు, జూన్ 9 : భారత్ అణు విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి చేయాలని, దీనివల్ల చమురు, బొగ్గు కంటె యురేనియంను ఇంధనంగా ఉపయోగించడానికి వీలవుతుందని, చమురును, బొగ్గును ఇతర ప్రయోజనాలకు వినియోగించవచ్చునని భాభా అణుపరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఆర్. రామన్న నేడిక్కడ సూచించారు.

డాక్టర్ రామన్న ఇక్కడ ఒక రేడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఆహారం నిల్వ చేయడం సహా పెక్కు విధాలుగా అణుశక్తి ఉపయోగపడుతుందని, వైద్య శాస్త్రంలో బాగా ఉపయోగిస్తుందని అన్నారు.

ఇటీవల భూగర్భంలో భారత్ జరిపిన అణుశక్తిపరీక్ష పలువురు ప్రముఖుల సమిష్టి కృషిగా డాక్టర్ రామన్న అభివర్ణించారు. ఈ అణుశక్తి పరీక్ష అణుశాస్త్ర విజ్ఞానంలో నూతన అంశాన్ని సూచించక పోయినా, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విషయంలో ఇది కొంత కొత్త సమాచారం తెలిపిందని, ఈ పరీక్షవల్ల శాస్త్రీయంగా లభ్యమైన వివరాలు ప్రజలకు తెలుపబడతాయని ఆయన అన్నారు.

ఇటువంటి ప్రేలుళ్లు కొత్త ఖనిజవనరులు కనుగొనడానికి, రిజర్వాయర్లు, ఆనకట్టలు, కాల్వల నిర్మాణానికి తోడ్పడగలవని ఆయన చెప్పారు.

ట్రాంబేలోని 'పూర్ణిమా రియాక్టర్' ప్రస్తుత ప్రయోగంలో కీలక పాత్ర వహించినదని ఆయన అన్నారు.

తెలంగాణాకు కేటాయింపు అసంతృప్తికరం: తెలంగాణా హక్కుల సంఘం ప్రకటన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాదు, జూన్ 9 : ఆరుఅంశాల పథకం క్రింద తెలంగాణాకు కేటాయించిన మొత్తం పట్ల తెలంగాణా హక్కుల రక్షణ సంఘం అసంతృప్తి వెలిబుచ్చింది. తెలంగాణాకు కేటాయించిన యీ స్వల్ప మొత్తమైనా ఆంధ్రకు మళ్లించకుండా యీ ప్రాంతంలో ఖర్చు పెట్టటం అసమానాన్యాయమేనని కూడా ఆ సంఘం పేర్కొన్నది.

తెలంగాణా హక్కుల రక్షణ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. ప్రేమ్‌చంద్ పత్రికలకు ఒక ప్రకటన విడుదలచేస్తూ రాష్ట్రానికి మంజూరు చేసిన 90 కోట్ల రూపాయలలో తెలంగాణాకు 45 కోట్లు అయిదు సంవత్సరాలలో ఖర్చు చేయవలసి వున్నదని అన్నారు. అంటే తెలంగాణాలోగల కోటిన్నర జనాభాకు అయిదు సంవత్సరాలలో ఒక్కొక్కరికి 30 రూపాయలు మాత్రమే ఖర్చు చేయటమవుతుందని ఆయన అన్నారు.

—:o:—

షెడ్యూల్ తరగతుల ఉన్నతికి కొత్త సంస్థ

బెంగుళూరు, జూన్ 9 : షెడ్యూల్ తరగతులు, షెడ్యూల్ కులాలవారి జ్ఞానోదయం కలిగించి, తమ విముక్తికై వారు ఆందోళన జరిపేటట్లు చేయటానికి అఖిల కర్నాటక షెడ్యూల్‌కులాలు, తరగతుల సంక్షేమసంస్థ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశారు.

ఈ విషయాన్ని సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. రాజన్ విలేకరులకు చెబుతూ తమ సంస్థ ఏ రాజకీయ పార్టీలో సంబంధం పెట్టుకొనదని స్పష్టం చేశారు.

118 ఏండ్లనాటి వర్తకసంఘం మూసివేత

మధురై, జూన్ 9 : 118 సంవత్సరాల నాడు ఏర్పాటయిన మధురై ధాన్య వర్తకుల సంఘాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్తలెవీ విధానానికి నిరసనగా గత బుధవారంనుంచి మూసివేశారు. వర్తకులు సేకరించిన ధాన్యంలో 25 శాతం సరకును లెవీగా చెల్లించాలన్న ప్రభుత్వ విధానం జనవరినుంచి అమలు జరుగుతోంది. మధురై సంఘంలో లైసెన్సులు వున్న 66 మంది సభ్యులువున్నారు. వీరు కమిషన్‌దారులే గాని వర్తకులు, లేదా బ్రోకర్లు కాదని సంఘాధ్యక్షుడు అన్నారు. సంఘంమూసివేతవల్ల వేయిమందికి జీవనోపాధి పోయిందన్నారు.

చేతబడి చేస్తున్నారన్న అనుమానంపై ముగ్గురిపై గ్రామస్తుల దాడి : ఒక స్త్రీ మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

జహీరాబాద్, జూన్ 9: జహీరాబాద్ తాలూకాలోని చిరగ్‌పల్లి గ్రామంలో గత గురువారం నాడు మధ్యాహ్నం 11 మంది వ్యక్తులు లాటీలతో ఒక ఇంటిలో వున్న ముగ్గురి పై దాడి చేశారు. దాడికి గురి అయిన వారిలో ఇద్దరు స్త్రీలు కూడావున్నారు. వీరు ముగ్గురూ "భానమతి" (చేతబడి) చేస్తున్నట్లు అనుమానించి పై 11 మంది దాడి జరిపినట్లు తెలిసింది. దాడి దరిమిలా శివరామమ్మ అనే అవిడ జహీరాబాద్ ఆసుపత్రిలో మరణించింది. పోలీసులకు అందిన సమాచారంప్రకారం శివరామమ్మ, గాదెమ్మ, బుచ్చిరెడ్డి అనే వారు నివసిస్తున్న ఇంటిపై పెంటారెడ్డి నాయకత్వాన 11 మంది దాడి చేశారు. శివరామమ్మ, గాదెమ్మ, బుచ్చిరెడ్డి "భానమతి"లో నిమగ్నమయి వున్నట్లు దాడిలో పాల్గొన్నవారు నమ్మారు. దాడి చేసిన వారి దగ్గర లాటీలు వున్నాయి. వారు లాటీలతోను, పిడికిళ్లతోను ఇంటిలో వున్న ముగ్గురినీ కొట్టారు. ముగ్గురూ స్పృహ తప్పి పడిపోయారు. ఈ సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసుల సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ నజముల్‌హసన్ నాయకత్వాన వెళ్ళి గాయపడిన వారిని జహీరాబాద్ ఆసుపత్రిలో చేర్చారు. శివరామమ్మ అక్కడ మరణించింది. బుచ్చిరెడ్డికి చేతిని తీసివేయవలసి వచ్చింది. అతడిని చికిత్సకోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి పంపించారు. గాదెమ్మ జహీరాబాద్ ఆసుపత్రిలో కోలుకొంటున్నది. పోలీసులు పెంటారెడ్డిని అరెస్టు చేశారు. డి. ఎస్. పి. శ్రీ పుల్లారెడ్డి సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. దర్యాప్తు పురోగతిలో వున్నది.

—:o:—

భారత్ విధానం: బ్రిటన్ అవగాహన

న్యూఢిల్లీ, జూన్ 9 : అణుశక్తి పరీక్ష విషయంలో భారత వైఖరిని బ్రిటన్ అవగాహన చేసుకున్నప్పటికీ, పాశ్చాత్య ప్రపంచంలోని నాయకుల మనస్సులలో గల అపోహలను తొలగించడానికి భారత్ మరికొన్నిచర్యలు తీసుకొని వుండవలసిందని అభిప్రాయ పడుతున్నది.

బ్రిటిష్ విదేశాంగ, కామన్వెల్తు శాఖ సహాయమంత్రి శ్రీ డేవిడ్‌ఎన్నాల్స్ గతవారం లండన్‌లో భారత విదేశీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్‌తో జరిపిన చర్చల సందర్భంలో బ్రిటన్ అభిప్రాయం వ్యక్తం చేయడం జరింగింది.

లాటిన్ అమెరికా దేశాలు, బ్రిటన్‌లో తన మూడువారాల పర్యటన ముగించుకుని వచ్చిన అనంతరం శ్రీ సింగ్ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తిని వినియోగించాలన్నది తమ ఉద్దేశ్యమని కొట్టిపెట్టేవర్యను భారత్ తీసుకునివుండివుంటే బాగుండేదని శ్రీ డేవిడ్‌ఎన్నాల్స్ భావించినట్లు చెప్పారు. మనవాదం సంతృప్తికరంగా వున్నట్టు వారనుకోవడం లేదని శ్రీ సింగ్ అన్నారు. అయితే భారత్ ఏమి చేయాలని శ్రీ ఎన్నాల్స్ వాంఛించినదీ శ్రీ సింగ్ స్పష్టం చేయలేదు.

శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తిని వినియోగించాలన్న భారత విధానాన్ని తాను స్పష్టం చేశానని శ్రీ సింగ్ చెప్పారు.

తాను సందర్శించిన నాలుగు లాటిన్ అమెరికన్ దేశాలు కూడా అణుశక్తి రంగంలో భారత విజయాన్ని హర్షించినవని శ్రీ సింగ్ తెలిపారు. అర్జెంటీనా అధ్యక్షుడు పెరాన్ భారత విజయాన్ని బాహాటంగా అభినందిస్తూ అణుశక్తిని ఇతర ప్రయోజనాలకు వినియోగించబోయేముందు తన వాగ్దానాన్ని భారత్ నిలుపుకోగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారని శ్రీ సింగ్ అన్నారు.

షేక్ అబ్దుల్లాతో స్వరణ్‌సింగ్ చర్చలు

శ్రీనగర్, జూన్ 9 : విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేటి ఉదయం కూడా షేక్ అబ్దుల్లాను కలుసుకుని సమాలోచనలు జరిపారు. కాశ్మీర్‌కు విస్తృత ప్రాతిపదికపై కొత్త ఏర్పాట్లు గురించి వారి మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం కూడా మధ్యాహ్నం నుంచి ఈ చర్చలలో పాల్గొనగలరని చెబుతున్నారు. శ్రీ స్వరన్‌సింగ్ నిన్న సాయంకాలం షేక్‌అబ్దుల్లాతో మూడు గంటలు సమాలోచనలు జరిపారు.

శ్రీనగర్, జూన్ 9 : విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నెమ్మన్న ఉదయం ఇక్కడకు రాగానే కాశ్మీర్‌ముఖ్యమంత్రిసయ్యద్ మీర్‌ఖాసింతో గంటసేపు సమావేశం జరిపారు.

తర్వాత ఆయన గవర్నర్ శ్రీ ఎల్.కె. రూపా ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధర్ కూడా పాల్గొన్నారు.

హర్యానా జైళ్ల అధికారి తల పోలీసులకు లభ్యం

చండీఘర్, జూన్ 9 : హర్యానా జైళ్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కదన్ హత్యపై పోలీసులు జరుపుతున్న దర్యాప్తులో నిన్న ప్రగతి కనిపించింది. శ్రీ కదన్ గృహంలోని నౌకరు లైలారామ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతను యిచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు శ్రీ కదన్ శిరస్సును, రివాల్వరును కనుగొన్నారు.

పోలీసు సీనియర్ సూపరింటెండెంట్ విలేఖరులతో ప్రసంగిస్తూ, నౌకరు యిచ్చిన సమాచారం ప్రకారం యీ హత్య ఒక వ్యక్తి చర్యగానా కనిపిస్తున్నదని అన్నారు.

నౌకరు లైలారామ్ నిన్న రిక్షాలో చండీఘర్ స్టేషన్‌కు వెడుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. అతను తీసుకువెడుతున్న సూట్‌కేసులో కొన్ని తాళాలు, ఒక చేతిగడియారం, విదేశీకెమెరా, ఒక ట్రాన్సిస్టరు, శ్రీ కదన్‌గుడ్డలు కనిపించాయి. పోలీసులు నౌకరునుఅరెస్టుచేసి ప్రశ్నలు వేసిన తరువాత అతడు వారిని ఇక పాడుపడిన బావిదగ్గరకు తీసుకువెళ్ళాడు. బావిలో శ్రీ కదన్ తల దొరికింది. సమీపంలోగల ఆడవిలో రివాల్వరు దొరికింది. నరికి చేయబడిన శ్రీ కదన్ చెయ్యిమటుకు దొరకలేదు.

సంప్రతింపుల ద్వారా దక్షిణ ఆసియా సమస్యల పరిష్కారం: సోవియట్ ఆఫ్ఘన్ దేశాల సూచన

మాస్కో, జూన్ 9 : దక్షిణ ఆసియాలో ప్రస్తుతంవున్న వివాదాలను అయాదేశాలు బయటివారి జోక్యం లేకుండా తమకుతాము సంప్రతింపుల ద్వారా పరిష్కారం చేసుకోవాలని నిన్నరాత్రి ఇక్కడ విడుదలైన సోవియట్—అఫ్ఘనిస్తాన్ సంయుక్త ప్రకటన గట్టిగా అభిప్రాయ పడింది.

శాంతిని పటిష్టం చేయడానికి ఉపఖండంలో దేశాలు చేసే కృషికి సోవియట్ అఫ్ఘన్ దేశాలు మద్దతు యిస్తగలవని, అఫ్ఘన్ ప్రధాని మహ్మద్ దావూద్ రష్యాలోఅయిదు రోజులపాటు జరిపిన పర్యటనానంతరం నెలపడిన సంయుక్త ప్రకటన తెలియజేసింది.

1974 ఏప్రిల్‌లో భారత, పాకిస్తాన్ బంగ్లాదేశాల మధ్యనుదిరిన త్రైపాక్షికఒప్పందం ఉపఖండంలో శాంతి సుస్థిరతలను పటిష్టం చేయడానికి మంచి ప్రాతిపదిక కల్పించినదని ఆ ప్రాంతందేశాల మధ్య శాంతియుత సంబంధాలు సహకారం నెలకొనడానికి అవకాశం కల్పించినదని ఈ ప్రకటన వివరించింది.

జలూచి, ఫఖ్తూన్ సమస్యపై పాకిస్తాన్‌తో అఫ్ఘనిస్తాన్‌కుగల విరోధంలో అఫ్ఘనిస్తాన్‌కు సోవియట్ మద్దతు, ఆసియా సమిష్టి భద్రతను గురించిన రష్యా ప్రతిపాదనకు అఫ్ఘనిస్తాన్ మద్దతు, ఈ సంయుక్త ప్రకటనలో మొదటిసారిగా వ్యక్తం చేయబడ్డాయి.

అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌ల మధ్య గల రాజకీయ వివాదం శాంతియుత మార్గంలో సంప్రతింపుల ద్వారా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని ఈ సంయుక్త ప్రకటన వెలిబుచ్చింది.

—:o:—

కొత్త పార్టీలో విలీనానికి ఎస్. ఎస్. పి. సుముఖత

అల్వే, జూన్ 9 : ఏడు ప్రతిపక్షపార్టీల కలయికవల్ల రూపొందుతున్న కొత్త పార్టీలో విలీనం కావడానికి సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ సంఘం సుముఖతను వ్యక్తపరచింది. సంఘం చివరలో ఈమేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

త్రోయ్ జాతీయ సమస్య సమావేశం రేపు ఇక్కడ జరుగుతున్నది. వారు తీర్మానం చేస్తారు.

ఆఫ్రికన్ దేశాలకు చమురు ధర తగ్గింపు: అరబ్‌రాజ్యాల విముఖత

మొగడిషు, జూన్ 9 : ఆఫ్రికన్ దేశాలకు చమురు ధరలు తగ్గించడానికి అరబ్ చమురు ఉత్పత్తి దేశాలు నిరాకరించినవని ఆఫ్రికన్ విదేశాంగమంత్రులకు తెలియజేయడం జరిగింది.

సోయాని రాజధానిలో జరిగిన 42 ఆఫ్రికన్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో అరబ్ నిర్ణయాన్ని గురించి చెప్పడంవల్ల జరిగింది.

సూడాన్, చోట్సవానా, కామరున్, టాంజానియా, ఘనా, మాలి, జియారెలత్‌లోకూడిన ఏడు ఆఫ్రికన్ దేశాల సంఘం ఈ విషయంపై అరబ్‌దేశాలలో సంప్రతింపులు జరిపింది. వియన్నాలో పెట్రోలియం సంగమతి దేశాలతో ఇంకా సంప్రతింపులు కొనసాగించగలమని ఈ సంఘం పేర్కొన్నది.

సాలూరులో కల్తీ గ్రైప్‌వాటర్ పట్టివేత

శ్రీకాకుళం, జూన్ 9 : కల్తీమందులను విక్రయిస్తూన్న నేరంపై సాలూరులో యీ నెల 6వ తేదీన దురుగంట్ల నాగరత్నం అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఆతని వద్ద 100 సీసాల కల్తీ గ్రైప్‌వాటర్ దొరికింది.

ఇట్టిపెట్టి గ్రైప్‌వాటర్‌ను భారీమొత్తంలో రాజమండ్రిలో నివితోటఏధిలో తయారు చేస్తున్నట్లు అరెస్టు చెప్పాడు. పార్వతీపురం డి. ఎస్. పి. యితర అధికారులు రాజమండ్రికి బయలుదేరి వెళ్ళారు. (స్వ.వి.)

—:o:—

రాజాం వద్ద బియ్యం పట్టివేత

శ్రీకాకుళం, జూన్ 9 : ఈ నెల ఆరవ తేదీన అక్రమంగా రవాణా అవుతున్న 58 బస్తాల బియ్యాన్ని రాజాంవద్ద శ్రీకాకుళం జిల్లా సివిల్ సప్లయిస్ చెక్‌పోస్టు ఇన్‌స్పెక్టరు శ్రీ నాగేశ్వరరావు పట్టుకున్నారు (స్వ.వి.)

కొలంబియా విమానం పతనం: 44 మంది మృతి

బొగోటా, జూన్ 9 : కొలంబియా ఏయిర్ లైన్స్ విమానం నిన్నరాత్రి వెనుజులా సరిహద్దు వద్ద కూలిపోగా 44 మంది మరణించారని కుకుటా పట్టణంలోని అగ్నిమాపక దళం ప్రతినిధి తెలిపారు

టావో విమాన సంస్థకు చెందిన లాక్‌హీడ్ వికాంటు విమానంలో మొత్తం 37 మంది ప్రయాణికులున్నారు. వీరిలోనలుగురు సిబ్బంది వున్నారు. ఈ విమానం ఒక పర్వతాన్ని ఢీకొని మండుతూ యిప్పటికు 300 కిలోమీటర్ల దూరంలో కూలిపోయింది.

కుకుటాపట్టణానికి 20 కిలోమీటర్లదూరంలో విమానం కూలిపోయిన ప్రాంతానికి హెలికాప్టర్లు అగ్నిమాపక దళాలు వెళ్ళాయి. విమానంలోని వారెవరో సజీవులుగా మిగిలి వున్నట్లు అగ్నిమాపక దళం ప్రతినిధి అన్నారు.

—:o:—

మావ్‌కు వారసురాలుగా చియాంగ్‌చింగ్

మాస్కో, జూన్ 9 : మావ్‌సేటుంగ్ సతీమణి చియాంగ్‌చింగ్ మావ్‌కు వారసురాలు అవకపోవచ్చు అన్నారు. ఆమె శ్రీ మావ్‌కు స్థానే ద్వితీయ స్థానం ఆక్రమించవచ్చునని సోవియట్ యూనియన్ అభిప్రాయపడుతున్నది.

కమిళనాడు పరిశ్రమల మంత్రి బెల్‌గ్రేడ్ రాక

బెల్‌గ్రేడ్, జూన్ 9 : తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. మాధవన్, కొన్ని పారిశ్రామిక సభలకు విదేశ సహకారం పొందే ప్రయత్నంలో దాంపాలో పర్యటిస్తూ ఇక్కడికి వచ్చారు. ఆయన మూడు రోజులు ఇక్కడ వుంటారు.

వైద్య ఆరోగ్యశాఖలో కార్యకర్తల తొలగింపు నిలుపుదలకు ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 9 : ఆరోగ్యవైద్యశాఖలో ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తలు ఉద్యోగాల నుండి తొలగింపబడాన్ని నిలిపివేయాలని ఆ శాఖ డైరెక్టరు ఆదేశించారు.

కర్ణాటక పూర్తి చేసిన ఏకరార్థసాధక ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తలను యిప్పుడున్న జాబితాలో నియమించాలనీ, యిక పై వచ్చే జాబితాలోనూ నియమించాలని కూడా ఆరోగ్య వైద్యశాఖ డైరెక్టరు ఆదేశాలు జారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్యఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ముఖ్యమంత్రికి, శాఖ డైరెక్టరుకు చేసిన విజ్ఞప్తి ఫలితంగా యీ ఆదేశాలు జారీ అయ్యాయి. శాఖ డైరెక్టరు జారీచేసిన ఆదేశాలకు ఉద్యోగ సంఘం నాయకులు కృతజ్ఞతాదాలు చెప్పారు.

రాష్ట్రాల అధికారాలపై సదస్సు : కరుణానిధికి చిమన్‌భాయ్ సూచన

మద్రాసు, జూన్ 9 : రాష్ట్రాలకు యిప్పుడున్న అధికారాలను గురించి పరిశీలించటానికై నిష్ణాతులు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులతో ఒక సదస్సును ఏర్పాటు చేయవలసిందిగా తాము తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని సూచించినట్లు గుజరాత్ నవనిర్మాణ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ విలేకరులకు తెలిపారు.

బాలీలు సంఘిక సంస్థను మండలి సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన శ్రీ పటేల్ నిన్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో ఒక గంటసేపు సమావేశమయి వచ్చారు. తాము అతిముఖ్యమైన అంశాలపై చర్చించినట్లు శ్రీ పటేల్ తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రాలకు అమలులో వున్న అధికారాలు చేసి, అంతే మోతాదులో వ్యవస్థలోనే రాష్ట్రాలు పనిచేయాలని కూడా చెబుతున్నారు శ్రీ పటేల్ పేర్కొంటారు.

21466 అడుగుల ఎత్తు శివలింగ శిఖరాన్ని అధిరోహించిన ఐ. టి. బి. పి. బృందం నాయకుడు శ్రీ హుకుమ్‌సింగ్.

భారత్‌లో కుటుంబనియంత్రణ పథకాలకు 400 లక్షల డాలర్లు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, జూన్ 9 : కుటుంబ నియంత్రణ పథకాల అమలుకుగాను భారతదేశానికి అయిదేండ్ల కాలంలో 400 లక్షలడాలర్ల ఆర్థిక సహాయాన్ని బ్రిటిష్ రాజ్యసమితికి చెందిన జనాభా కార్యక్రమాల నిధి అందజేయదలచింది. సాలుకు సుమారు 80 లక్షలడాలర్ల మేరకు ఖర్చు కాగల పథకాల విషయంలో భారత ప్రభుత్వం నుంచి విడివిడిగా అందే అభ్యర్థనలను ఆమోదించాలని ఈ నిధి వారు ఉద్దేశ పడుతున్నారు.

సంతాన నిరోధకశస్త్రచికిత్సల ఏర్పాట్లకు, గర్భనిరోధక సాధనాల ఉత్పత్తికి అదనపు కర్మాగారాల స్థాపనకు కుటుంబనియంత్రణ కార్యకర్తల శిక్షణకు సంబంధించిన పథకాలు సమితి నిధి సహాయం అందేవాటిలో పున్నాయి.

ప్రస్తుతం మనిలాలో సమావేశమవుతున్న సమితి అభివృద్ధి కార్యక్రమ పాలక మండలికి పై నిధి తాలూకు కార్యనిర్వాహక డైరెక్టర్ భారత్‌కు ఆయిదవ ప్రణాళికలో 400 లక్షల డాలర్ల సహాయం చేయాలని సిఫారసు చేశారు. సంతాననిరోధ శస్త్రచికిత్సలకు భారతప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం యిస్తున్నందువల్ల అయిదవ ప్రణాళికలో సంతాన నిరోధక శస్త్ర చికిత్సా శిబిరాలను అసంఖ్యాకంగా నిర్వహించడానికి సమితినిధి సహాయం ఉపయోగపడుతుంది. అయిదవ ప్రణాళికలో 180 లక్షల సంతాన నిరోధశస్త్ర చికిత్సలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రభుత్వ లాంచనాలతో సుబ్బారెడ్డికి అంత్యక్రియలు

కోయిలకుంట్ల, జూన్ 9 : ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి భౌతికకాయానికి శ్రీ సుబ్బారెడ్డి స్వగ్రామమయిన కోయిలకుంట్లలో నిన్న సాయంకాలం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని అంబులెన్సు వ్యానులో హైదరాబాద్‌నుంచి ఇక్కడకు తీసుకునివచ్చారు. వ్యాను వెంట సాయుధ పోలీసులు కూడా వచ్చారు. దారిలో కర్నూలులో ప్రభుత్వ అతిథి గృహం వద్ద శ్రీ సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని పట్టణ ప్రజల దర్శనార్థం ఒక గంట సేపు ఉంచారు.

ఇక్కడ శ్రీ సుబ్బారెడ్డి స్వగృహం నుంచి టాపులేని శకటంలో శ్రీ సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని శ్మశానవాటిక వరకు పూరేగింపుగా తీసుకునివెళ్ళారు. పోలీసులు తుపాకీలను తలక్రిందులుగా పట్టుకుని మవునంగా ముందు నడిచారు. పూరేగింపులో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆయన మంత్రివర్గ సహచరులు, శాసనసభాపతి శ్రీ పి. రంగారెడ్డి, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ ప్రభృతి నాయకులతో పాటు అసంఖ్యాక జనసందోహం పాల్గొన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి పెద్ద కుమారుడు శ్రీ రామస్వామిరెడ్డి చితికి నిప్పు అంటించారు. అంత్యక్రియలకు హాజరయినవారిలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి కూడా ఉన్నారు. అంత్యక్రియలు ఆసాంతం సంతాప సభ జరిగింది. శ్రీ సుబ్బారెడ్డి స్వర్గీయుడైన సందర్భంగా రెండు దినములపాటు మిషనుపై పాటించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సభాపతి శ్రీ పి. రంగారెడ్డి, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వెంకటనారాయణ, డాక్టర్ చెన్నారెడ్డి, రహదారుల మంత్రి శ్రీ సి.హెచ్. వెంకటరావు, మాజీ మంత్రి శ్రీ

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటు ద్వారా నిర్వహించబడు కాబిరింగ్ యూనిట్టు 1974 ఆగస్టు 1వ తేదీనుండి ఒక సంవత్సరం కాలము సికింద్రాబాదు రైల్వే స్టేషన్ వేర (F.O.R) అప్పుడ ములను సరఫరా చేయుటకొరకు దక్షిణ మధ్యరైల్వే యజమానియైన భారత ప్రెసిడెంటు తరఫున చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, సికింద్రాబాద్‌వారు సీలువేసిన టెండర్లను కోరుతున్నారు.

2. కాంట్రాక్టు సుమారు విలువ రు. 29000.

3. టెండరు ఫారములు, షరతులు నిబంధనలు వగైరాలను సెట్టు 13 రు.5.00 వంతున చెల్లించి చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు వారి ఆఫీసురూంలో కేటరింగ్ సెక్షన్, రైల్ నిలయం, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ — 500025 నుండి తేది 20—6—1974 సా. 3 గంటల వరకు పొందవచ్చును. ఈ డబ్బు ఎట్టి పరిస్థితులలో తిరిగి యివ్వబడదు.

4. ధరావతు రు. 725 లను లోభముగా చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి 25—6—1974 తేది సా. 12 గంటల లోగా చెల్లించి రసీదును టెండరుతోటాటుగా దాఖలు చేయవలెను.

5. టెండర్లు 20—6—1974 మ. 12 గంటల వరకు స్వీకరించి, అదేరోజు లోజ సా. 3 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరవబడును.

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్
సికింద్రాబాద్.

Pub. 98/74—75

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ)

పాల కొనుగోలు రేట్లు హెచ్చింపు

విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీ ప్రాంతపు మరియు రాజమండ్రి ప్రాంతపు పాల ఉత్పత్తి దారులకు విజ్ఞప్తి.

అయ్యా !

ఈ 1974వ సంవత్సరములో యింత వరకు రెండు పర్యాయములు పాల కొనుగోలు రేట్లను హెచ్చించడం జరిగింది. అయినప్పటికీ పాల ఉత్పత్తిదారులు ప్రస్తుత పాల తక్కువ దిగుబడి కాలములో (Lean Season) ఎదుర్కొంటున్న సాధక బాధకములను దృష్టిలో వుంచుకుని తేది 5—6—74 నుంచి ప్రస్తుతం అమలులోనున్న కొనుగోలు రేట్లపై లీటరుకు 20 పైసలు పెంచుతూ పాల కొనుగోలు రేట్లను నిర్ణయించడం జరిగింది. ఈ హెచ్చింపును సూచిస్తూ కొన్ని వెన్న శాతము రేట్లు ఈ క్రింద ఉదహరించబడినవి.

వెన్నశాతము	ప్రస్తుతం అమలులోఉన్న రేట్లు (లీటరుకు)	తేది 5.6.74 నుండి అమలుచేయు బడు రేట్లు (లీటరుకు)	తేది 5.6.73 న అనగా క్రితంసంవత్సరముఅమలుచేయు బడినరేట్లు (లీటరుకు)
గేదెపాలు :—	రు. పై.	రు. పై.	రు. పై.
5.5	1—07	1—27	0—50
6.0	1—22	1—42	1—02
7.0	1—42	1—62	1—22
8.0	1—61	1—81	1—41
9.0	1—71	1—91	1—51
10.0	1—81	2—01	1—61
ఆవు పాలు :—			
3.0	0—90	1—10	0—75
3.5	1—02	1—22	0—89
4.0	1—22	1—42	1—08
4.5	1—32	1—52	1—08

పై రేట్లను బట్టి ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించ వచ్చు. క్రింద టి సంవత్సరము యిదే కాలపు కొనుగోలు రేట్లు, పై తేది 5.6.74 నుండి అమలు చేయుబడు రేట్లు లీటరుకు 33 నుండి 44 పైసలు అధికము.

పాల ఉత్పత్తి దారులందరు ఈ సదవ కాశమును వినియోగించుకొని వారి వద్దనున్న మిగులు పాలన్నియు మాకు అందజేయవలసినదిగా మనవి చేస్తున్నాము.

షరా :— పాల కొనుగోలు రేట్లపై యితర వివరములైన విషయములకు దగ్గరలో నున్న పాలపొడి కేంద్ర సిబ్బందిని సంప్రదించండి.

విజయవాడ, 3—6—74

జనరల్ మేనేజరు,
పాలపొడి ఫ్యాక్టరీ, విజయవాడ—9.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

కొత్తగూడెం థెర్మల్ స్కీము IVవ దశ యూనిట్స్ 7 & 8

టెండరు నోటీసు

ఈ క్రిందతెలిపిన పనికి సీలువేసిన టెండర్లను 29—7—1974 తేది సా: 3 గంటల వరకు చీఫ్ ఇంజినీర్, సివిల్, ఏ.పి.ఎస్.ఇ.బి, విద్యుత్ సౌధ, గ్రౌండ్ ఫ్లోర్, హైదరాబాద్—500049, ఆంధ్రప్రదేశ్ వారిచే స్వీకరింపబడి అదే రోజు సా: 4 గంటలకు చీఫ్ ఇంజినీర్ సివిల్‌వారిచేగాని లేక వారి అనుమతి పొందిన గజిటెడ్ లిస్టెంటుచేగాని హాజరైన టెండరర్ల లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును.

వస్తు సంఖ్య	పనిపేరు	టెండర్లు పెట్టవలసిన చిరునామా	స్పెసిఫికేషన్ నెంబరు	ధరావతు	పూర్తిచేయు కాలపరిమితి
1.	KTPS IVదశలో (2 × 110MW యూనిట్లు) పవర్‌స్టేషన్ భవనము నకు ప్రధానమైన సివిల్ ఇంజినీరింగ్‌పనులు నిర్మాణము + 0.00 లెవల్ వరకు. బేస్ మెంటు స్లాబ్, కోల్‌మిల్లుకు పొం డేపన్ను, ఇతర ఎక్స్‌ట్రా మెంట్సుతో సహా.	రు. 103	C. 386 KGM-IV/74	టెండరు మొత్తానికి 2½%	9 (తొమ్మిది) నెలలు

2. కాంట్రాక్టు ఫారం : లంప్‌సమ్.

3. టెండరు ఫారములు పరిమిత సివిల్ ఆఫీసరు, ఏ. పి ఎస్ ఇ బి, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049, ఆం. ప్ర వారికి డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి వ్రాతపూర్వకమైన దరఖాస్తును పెట్టుకొని తేది : 1—7—1974 నుండి 24—7—1974 వరకు అన్ని పని రోజులలోనూ చీఫ్ ఇంజినీర్, సివిల్, ఏ. పి. ఎస్.ఇ బోర్డు, విద్యుత్ సౌధ గ్రౌండ్ ఫ్లోర్, హైదరాబాద్—500049, ఆంధ్రప్రదేశ్‌వారి ఆఫీసు నుండి టెండరు స్పెసిఫికేషన్లు పొంద వచ్చును. ఇవి విభములైన వెల్లింపులు ఆమోదించబడవు.

4. టెండరు షెడ్యూళ్ళను స్వయంగా లేక తమ గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారా పొందవలెను. టెండరు షెడ్యూళ్ళు సాధారణంగా పోస్టు ద్వారా పంపబడవు. కాని దరఖాస్తుదారులు దీనిఖర్చుతో ప్రత్యేకంగా కోరి, అదనంగా పోస్టు 18 రు. 10—00 వంతున టెండరుషెడ్యూళ్ళ భరితులోపాటు చెల్లించినట్లయితే పంపబడును. పోస్టులో షెడ్యూళ్ళు పంపినట్లు అని సమాలంలో టెండరర్లకు వేరుపరిచినట్లు లేక బట్వాడా లెనట్లయితే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు బాధ్యత లేదు.

5. టెండరు షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లు ఆఫీసు వెళ్ళండన పరిమిత ఎట్టి పరిస్థితిలోనూ పొడిగించ యివ్వబడదు.

6. కావలసిన అంతర సమాచారమును చీఫ్ ఇంజినీర్, సివిల్, ఏ పి ఎస్ ఇ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్—49, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుండి ఆఫీసు పనివేళలో పొంద వచ్చును.

Phone : 34739, 30105
Extn : 204 or Ext : 217
Gram : HYDRELICS

చీఫ్ ఇంజినీర్ (సివిల్)
విద్యుత్ సౌధ, హైదరాబాద్—49.

ప్రొద్దుటూరులో ఎరువుల కుంభకోణం: పరిషత్‌లో సభ్యుల ఫిర్యాదు

కడప, జూన్ 9 : ఎరువుల ధరల నెంపుదలను ప్రజలపరిశీలించాలని ప్రభుత్వానికి కడపజిల్లా పరిషత్ నిర్వాహకసమావేశంలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

కడపజిల్లా పరిషత్ సమావేశం యీ నెల ఆరవ తేదీన జరిగింది. ఎరువులను సంహేతి ధరల పై సభ్యులు తమ ఆందోళనను వెలిబుచ్చారు.

ఒక వ్యవసాయశాఖ అధికారి ప్రొద్దుటూరులో ఒక ఎరువుల వ్యాపారితోకలసి అక్రమ పద్ధతులు జరుపుతున్నట్లు కమలాపురం సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి అన్నారు. దీనిపై సభ్యుడు శ్రీ నీరారెడ్డి ప్రసంగిస్తూ ప్రొద్దుటూరులో ఒక ఎరువుల వ్యాపారి కేంద్రంలో ఎరువుల ధరకంటే బస్తాకు 10 రూపాయలు ఎక్కువగా తీసుకుంటున్నట్లు ఆరోపించారు.

వ్యాపారులకు యిదివరకు సరఫరా చేసిన ఎరువులను పాత ధరలకే విక్రయించేటట్లు చూడాలని సభ్యులు కలెక్టరును కోరగా ఆయన ఆ మేరకు హామీ యిచ్చారు. (స్వ.వి.)

5 గురు బెంగాల్ మంత్రుల బర్తరఫ్‌కై 17 న ధరణ

కలకత్తా, జూన్ 8 : పశ్చిమ బెంగాల్ మంత్రి వర్గం నుంచి అయిదుగురు మంత్రులను తొలగించాలని కోరుతూ జూన్ 17 నుంచి రాష్ట్ర సచివాలయం ముందు 48 గంటల పాటు ధరణ జరపాలని కాంగ్రెసు యువజన, విద్యార్థి విభాగాలు నిశ్చయించాయి. ఈ అయిదుగురు మంత్రులు "అసమర్థులు, అవినీతి పరులు" అని ఆ విభాగాలు భావిస్తున్నాయి.

ఆ మంత్రులపై చర్య గైకొనక పోతే ఉభయ విభాగాల తరఫున ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వద్దకు రాయబారం వెళ్ళగలమని ఉభయ విభాగాల నాయకులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వివర్యు

న్యూఢిల్లీ, జూన్ 9 : సవరించిన ఇంటి అద్దె, దీన భత్యాలను 1973 నవంబర్ 1 నుంచి చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటనకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు నేడు ఆశ్చర్యం ప్రకటించారు. 1973 అక్టోబరు నుంచి ఇది చెల్లించబడాలని వేతన సంఘం సిఫార్సు చేసిందని, ప్రభుత్వం ఏక పక్షంగా నవంబర్‌కు మార్పు చేసిందని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

భారత లౌకికవిధానం: పోప్‌పాల్ ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 9: భారతదేశపు లౌకికవిధానాన్ని పోప్‌పాల్ కొనియాడారు. భారతలోని క్రైస్తవులకు మరియు ముస్లిములను చక్కగా ఆదరిస్తున్నందులకు ఆయన ఎంతగానో హర్షించారు.

కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బారువా ఇటీవల రోమ్ వెళ్ళినప్పుడు పోప్‌పాల్‌ను ప్రత్యేకంగా కలుసుకొన్నారు. ఆ సమయంలో శ్రీ బారువాతో పోప్‌పాల్ మాట్లాడుతూ భారత్‌లో క్రైస్తవులు మరియు ముస్లిములు భారత ప్రజల సంక్షేమం కొరకు ఇతర మతాల వారితో కలసి సన్నిహితంగా పని చేయగలరని పాపా యిచ్చారు. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి తన సుదీర్ఘ శుభాకాంక్షలను అందజేయవలసిందిగా శ్రీ బారువాను పోప్ కోరారు.

కొచ్చిన్ జూన్ 9 : కేరళ స్వాతంత్ర్య దినం చరిత్ర రచనకు కేరళ స్వాతంత్ర్య సమరయోధుల సంఘంవారు ఏడిగా ఒక సంపూర్ణ నివ్వాలు చేశారు.

తిరుమలకాలిబాటపైదోపిడీ, కత్తిపోట్లతో యాత్రికుని మృతి

స్వకీయ విలేకరి

తిరుమల, జూన్ 9 : తిరుపతి—తిరుమల కాలిబాటపై కటిపల్ల జరిగిన దారిదోపిడీలో కత్తిపోటుకు గురియై గాయపడి, శేషాద్రి అనే యాత్రికుడు తిరుపతి ఆస్పత్రిలో చనిపోయాడు.

తంబాపురానికి చెందిన వాసుదేవన్ దంపతులు, కుమారుడు వి. శేషాద్రి నలుగురి కుటుంబసభ్యులు 6వతేదీ రాత్రి తిరుపతినుండి తిరుమలకు నడచి వెళ్ళుతుండినారు. వెనుకగా నడుస్తున్న ఆలిపండ్రులవెంట శేషాద్రి వుండినాడు. కుటుంబబృందానికి ఇతర సభ్యులు ముందు పోతుండినారు.

25—30 ఏండ్లు వయస్సున్న, తమిళం మాట్లాడే ఒకవ్యక్తి చాటునుండి హఠాత్తుగా వచ్చి శేషాద్రితల్లిముందు అడ్డంగా నిలబడి ఆమెవంటినిండావున్న నగలన్నీ తనకు ఇవ్వక పోతే కత్తితో పొడిచివేస్తానని ఆమెను బెదిరించాడట. అప్పుడు శేషాద్రి దొంగకు అడ్డు తగులగా, దొంగకత్తితో శేషాద్రి కుడి చేతికోసి, పారిపోయాడట.

ఆ తరువాత దొంగ యాత్రికులవద్ద వుండిన ఒక సంచీని, నగదును తాస్కొని పారిపోయాడట.

వాసుదేవన్ దంపతులు శేషాద్రిని తీసుకు వెళ్ళి దోపిడీకన్న శ్రీ నరసింహస్వామి ఆలయంలోపడుకోబెట్టి, తిరువాల వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు శేషాద్రిని తిరుపతి ఆస్పత్రికి తీసుకువెళ్ళారు. అక్కడ శేషాద్రికి ప్రథమ చికిత్సచేసి, ఆయన్ను తిరుపతి ఆస్పత్రికి చేర్చారు. దయిలా శేషాద్రి చనిపోయాడు.

తిరుమల కాలిబాటపై ఇట్టి సంఘటన ఇటీవలకాలంలో జరుగలేదు.

ఇదివరలో దారికాచి యాత్రికుల దోపిడీ కేసులు జరిగాయి. దారిదోపిడీ నివారణ చేయడంకుగాను పోలీసులు తిరుమల కాలిబాటపై గస్తీ ఏర్పాట్లు చేశారు.

6వతేదీ రాత్రి తిరుమల కాలిబాటపై పోలీసు గస్తీ వుండినదా లేదా అనే విషయం తెలియడంలేదు.

కేరళలో యిప్పటికీ రోడ్లపై హరిజనులకు ఆంక్షలు

కొచ్చిన్, జూన్ 9 : కేరళ ఉత్తర ప్రాంతంలో యిప్పటికీ కన్ని రోడ్లపై హరిజనులు వెళ్ళటానికి వీలులేకుండా వున్నదని, అవమానం పొందుతామేమోనన్న భయంతో హరిజనులు నడవటం లేదని కేరళ ఆలయ రంగిక మంత్రి శ్రీ కె. కరుణాకరన్ అన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ సమావేశంలో నేడు ఆయన ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చి 27 సంవత్సరాలతరువాత యిప్పుడుకూడ హరిజనులపై నిరాటంకంగా అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు.

హరిజనులకు సహాయం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పోలీసు విభాగాన్ని నిర్వాహం చేసిందని ఆయన చెబుతూ యీ విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సుందరకాండ

61 వ సర్గ

—యామిజాల పద్మనాభస్వామి

రాఘవే వార్తనిర్వృత్తిం
కర్తుంచ పరమం యశః
సమాధాయ సమృద్ధార్థాః
కర్మ సిద్ధిభిరుస్థితాః 5

సముద్ర లంఘనం, సీతా దర్శనం, లంకా దహనం— వంటి దుస్సాధ్యములైన పనులు సాధించి ఆనందముతో ప్రశంసా పాత్రులై శ్రీరాముని పనిని నెరవేర్చి కీర్తి సంపాదించాలనే సంకల్పములో మహోత్సాహముతో ఆకాశం మీద ప్రయాణిస్తున్నారు.

ప్రియాఖ్యాదోన్ముఖా స్సర్వే
సర్వేయుర్మధుభి సంగిన :
సర్వేరామ ప్రతీకారే
నిశ్చితార్థా మనస్వినః 6
స్వవమానా: భమాపృత్య
తత్రస్తే కామనాకు :

సందనోపమ మాసేదు
ర్వనం ప్రమదనాయకమ్ 7

ఎంత వేగం వెళ్ళి శ్రీరామునకు సంతోషంగా సీతా దర్శన వృత్తాంతం చెప్తామా! ఎంత త్వరగా రావణునితో యుద్ధం మొదలుతుందా! వాడు చేసిన మోసానికి ఎంత వేగం ఎదురు దెబ్బ కొట్టుతామా అనే ఉత్సాహోత్సాహాలతో వానర వీరులు ఆకాశం మీంచి ఎగురుతూ వెళ్ళివెళ్ళి పూదీగలతో, ఫల పుష్పాలతో రెండవ నందన వనమా! అన్నట్లున్న మధువనాన్ని చేరారు.

ఉత్పత్యమధువనమాసు
సుగ్రీవస్యాభి రక్షితమ్
అధృష్యం సర్వభూతానాం
సర్వ భూతాపహారిణమ్ 8

అది సుగ్రీవుని రాజధానిలో ఏ ప్రాణికీ రోజల కాలుపెట్టడానికి సాధ్యం కానిది. అంత రమణీయమైన వనం లేదని అందరూ పొగడుతూ ఉంటారు.

(స ర్గ సం)

"మొదట అనుభవం"

రాయిన ఎన్నో చిత్రాలలో ఎన్నోరకాల వేషాలను వేశాడు. ఒక దశాబ్దం పాటు ప్రేక్షకులను తన హాస్యనటనా ప్రాభవంతో అకట్టుకున్నాడు.

నటుడుగా గుర్తింపు వచ్చిన తరువాత నిర్మాతగా రూపం దాల్చి, నటరత్నను పెట్టి ఒక సాంఘికాన్ని నిర్మించి కాను సంపాదించాడు.

మరునటి సంవత్సరం దర్శకుడు కూడా అయినాడే అయ్యి, ఒక నవ్వుల పర్వం కురిపించే కథను అందించి ప్రేక్షకుల చేత సెహభాస్ అనిపించుకున్నాడ

ఇప్పుడు యింతవరకు చెయ్యని పనిని యీయన చేపట్టాడు. అదేమిటన తండ్రిగా, కొడుకుగా ద్విపాత్రాభినయం చెయ్యడమే.

ఇట్టి కొత్త పనిని యీయన చేసున్నది ఎక్కడన "మాంగల్య భాగ్యం" చిత్రంలోనే. రెండు పాత్రలను పోషిస్తున్న వ్యక్తి యీ చిత్రానికి దర్శకుడు కూడా. పేరు

ఓ ఉన్నత శిఖరం

హమ్ రాహి

రణదీర్‌కపూర్, తనూజలు నాయకా నాయికలుగా రామానందసాగర్ నిర్మించిన కొత్తరంగుల చిత్రం "హమ్‌రాహి" ఆద్యంతం ప్రేక్షకులను నవ్వించి మంచి వినోదాన్ని కలుగజేస్తుంది. ఒక ప్రయివేటు కంపెనీలో ఖాళీగావున్న ఒక పెద్ద ఉద్యోగానికి ఇంటర్వ్యూకు రావలసిందిగా విద్యావికురైన ఒక అబ్బాయికి, ఒక అమ్మాయికి పిలువువస్తుంది. ఇంటర్వ్యూకు బొంబాయి ప్రయాణమై వెడుతూ వీరిద్దరూ రైలులో కాకతాళీయంగా కలుసుకుంటారు. అప్పటి నుంచి, చివరకు వీరు ఇంటర్వ్యూకు వెళ్ళేవరకు జరిగే చిత్రమైన సన్నివేశాలు, సంఘటనలు మంచి వినోదాన్ని కలిగిస్తాయి. రజేంద్రనాథ్, సుజిత్‌కుమార్, లక్ష్మీఛాయ ప్రభృతులు కూడా నటించిన ఈ చిత్రానికి ఆనందసాగర్ దర్శకత్వాన్ని, కళ్యాణ్‌జీ, ఆనందజీ సంగీత దర్శకత్వాన్ని నిర్వహించారు. శ్రీవిజయలక్ష్మీ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలయింది.

— గాంధి.

దినఫలం

10 6 1974 సోమవారం

శ్రీ నం. 1896 క్రోధి మాసం 20

* మేషం : మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.
* వృషభం : వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.
* మిథునం : ఉద్యోగంలో ప్రయాసకలుగుతుంది. అనవసరమైన వ్యయం చేస్తారు.
* కర్కాటకం : మీ ఆలోచనలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.
* సింహం : వ్యాపారంలో శ్రమ మీద కూలితి లభిస్తుంది. సోదరులతో పనిపట్టింపులు తగవు.
* కన్య : సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో అదాయం బాగుంటుంది.
* తుల : బంధువులకు సహాయం చేస్తారు. దైవకార్యాలు నెరవేరతాయి. ఉద్యోగంలోగౌరవం బాగుంటుంది.
* వృశ్చికం : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. నిజ్జస సాంగత్యం లభిస్తుంది.
* ధనుస్సు : నూతన విషయాలను తెల్సుకొంటారు. అన్ని వ్యవహారాల్లోను శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.
* మకరం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.
* కుంభం : సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది.
* మీనం : వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. సంతానానికి సౌఖ్యంలోపం లభిస్తాయి.

— మహే

మాడూరి సమస్య

డ్డ సమస్య

(10రూ. బహుమతిపొందినలేఖ

నేమిరెడ్డిపల్లికి రోడ్డు ఉంది కాని వానాకాలంలో రాదానికి వీలుగాఉండదు.

యం. ధర్మజ్ఞాని, ఇంటర్, నేమిరెడ్డిపల్లి, తిరువూరు తాలూకా, కృ. జి.

ఫిల్లింగ్ స్టేషన్‌పై జనసంఘం కార్యకర్తల దాడి

న్యూఢిల్లీ, జూన్ 8 : కొందరు జనసంఘం కార్యకర్తలు నిన్న సాయంత్రం పార్లమెంటు వీధి పోలీసుస్టేషన్‌లోని జ్యూలీబూత్‌పై దాడిచేసి, కిరోసిన్‌ను పోదుచేసి, విధి నిర్వహణలో ఉన్న అధికారిని కొట్టారని పోలీసులు ఆరోపించారు.

వారిలో 11 మంది పోలీసు సూపరింటెండెంట్ ఆఫీసు ముందు బైఠాయింపు జరుపుతూండగా అక్రమ ప్రవేశం, దొమ్మీ, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలగజేయడం, నిరోధపుటుత్తర్వులు ఉల్లంఘన అన్న ఆరోపణలపై వీరిని జీపులోకి తీసుకోవడం జరిగిందని పోలీసులు చెప్పారు.

ఎన్నికల సంఘం ఆఫీసు ఎదుట తాము ధర్నా జరుపుతుండగా పోలీసులు డాక్టర్ సమర్‌నాథ్‌కుమార్ (ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌కు రామ్‌నగర్ నుంచి జరిగే ఉపఎన్నికలో జనసంఘం అభ్యర్థి)ను పోలీసులు కొట్టారని సంఘ్ కార్యకర్తలు నిరసన తెలుపుతుండగా యిది జరిగిందని మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో జనసంఘం ప్రధాన నేతలకు చెప్పారు.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. పంచమి :

1974 వ సం. జూన్ 10 సోమవారం సూర్య: బ. పంచమి ప. 2.14, శ్రవణం : ఉ.9.39, వర్జ్యం: ప. 2.08 మొదల 3 56 వరకు.

1974 వ సం. జూన్ 11 మంగళవారం మంగ: బ. షష్ఠి : సా. 4.32, ధనిష్ట : ప. 12.34 వర్జ్యం : రా. 8.33 మొదల 10.19 వరకు.

మిషనరీ అమ్మకము

"Hydraulic press' 60 టన్నుల కపాసిటీ కలిగిన, స్టెయిన్‌లెస్‌స్టీల్ & యితర పనులకు ఉపయోగించ గలది అమ్మబడును. కావలసిన వారు సంప్రదించండి. akthi Industrie No: 57, Arcot Road Cpp Vasu studio Madras-23.

ప్రకటన

నా కళ్ళయింటయున్న సాధు ఉమామహేశ్వర రావును, అతని సోదరుడయిన సాధు వెంకట్రావును, బాపట్లలో "ఉమా క్లాత్‌సెంటర్" పేరుతో వ్యాపారముచేసి యున్నారనియు ఆ పేరము 31—3—74న రద్దుచేసికొని ఉన్నారనియు, పేరమునకు రావలసిన బాకీలన్నియు నాక్కలయింటయున్న ఉమామహేశ్వరరావుగారే వసూలు చేసుకొనుచున్నట్లుగా వ్రాసుకొని ఉన్నారనియు, బాకీదార్లు సదరు బాకీలు నా క్కలయింటికే చెల్లించవలయునని ఇందు మూలముగా తెలియచేయుచున్నది.

ఆలూరు కృష్ణమూర్తి,
అడ్వొకేటు, బాపట్ల.

వ్యాపారము

మావద్ద 300 ఆధునిక నమూనాలలో గల 1973 క్యాలెండర్లకు ఆర్డరుపొంది, 40% కమిషన్ పొందండి. లిథోప్రింటెడ్ లేబిల్సు వివరములకు కూడా వ్రాయండి.

Litho Labels Sivakasi (S I)

ఏజెంట్లు కావలెను

చిత్రములుగల 1975 సంవత్సరం క్యాలెండర్లకు యిజెంట్లు కావలెను. చక్కని కమిషన్ మరియు విలువగల బహుమతులు యివ్వబడును. వివరములకు వ్రాయండి.

SWASTIK PROCESS, SIVAKASI.

EDUCATIONAL

ఇంటివద్దనే షార్ట్‌హాండ్ షార్ట్‌హాండ్ స్వయంగా చదివి పిట్‌మెన్స్ షార్ట్‌హాండ్‌ఇంటి వద్దనే నేర్చుకోండి. ఇంటిలో నేర్చుకొనదలచిన వారి మిక్కిలి ఉపయోగమైనది. నెలకు 12 (పన్నెండు రూపాయలు) మనియార్డరు ద్వారా ప్రిన్సిపాల్‌కు పంపి, మీ కాపీపొందండి.

The Principal, National Institute : DLarwar.

బజంచంలో మిక్కిలి చిన్నది అయినా మిక్కిలి శక్తివంతమైన బాడ్ పినర్)

EXPO 77

రు 70 మాత్రమే

నేడే మీ ఆర్డరు పంపండి.

అల్పిత్‌దార్లు

MADHU TRADERS APM-7) 5A/19. Ansari Road, Delhi-6.

EDUCATIONAL

రేడియో వర్తీసింగు మరియు టెలివిజన్ మెకానిజమ్— వ్యాపార నౌకలకు వైర్‌లెస్ ఆపరేటర్— టెలిగ్రాఫ్— టెలిఫోన్— కోర్సులు. ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష అయినవారికి / అట్టివారికి కూడా బోధింపబడును.

Royal Telegraph Institute, (Govt. Recognised) Chintadripet, Madras-600002. ఫోన్: 86946 ప్రాస్పెక్టస్ : రు 2/-

మిషనరీ

ఇండస్ట్రియల్ మెషినరీకి సంబంధించి మీకు యేవి కావలసియున్నా సరే హెచ్.ఎం.సి కలుసుకోండి. ఆంగిల్ గేర్ హాబర్స్, సింగిల్ స్పిండిల్ ఆటోమేటిక్ లేతులు, (గేడెడ్ మిల్లింగ్ మేషన్ హాక్‌సామి మనులు, మేకులు, బోల్టులు, జంక్షన్స్, పిన్ అయారు, ప్లాస్టిక్ మెషినరీ మావద్ద దీర్ఘకాలికమైన క్రెడిట్ విధానములో లభిస్తుంది. వివరములకు సంప్రదించండి. హిందూస్థాన్ మెషిన్ ట్రాక్స్, 286, అంగప్ప నాయకన్ వీధి, మద్రాసు—600001., 204, మెట్టుపాళయంరోడ్, కోయంబత్తూరు—2, డి—1 యూనిట్ బిల్డింగ్, బెంగుళూరు—2.

స్వామి ట్యూటోరియల్ ఇన్‌స్టిట్యూట్

స్థాపితం : 1961)

9, జవహర్లాల్ రోడ్, టి. నగర్, మద్రాసు 17.

ఫోన్ నెం 442242.

ఆంధ్రా మెట్రిక్

(ఇంగ్లీషు & తెలుగు మీడియం)

పదో వర్గానికి శిక్షణ యివ్వబడును.

హాస్టల్ వసతులు గలవు.

ప్రవేశములు జరుగుచున్నవి.

దక్షిణ మధ్య రైల్వే

ఈ క్రింద తెలియు పర్చిన రైళ్ళలో స్లీపర్ కంపార్టుమెంట్లు మరియు పూర్తి రిజర్వేషన్స్‌లోతప్ప మిగతా రోజులలో అదనంగా టూరిస్టు అవరేటన్‌ను తొలగించవలసిందిగా ప్రజలు యింకు సూచనలుగా కోరబడుచున్నారు.

1. నెం. 348 పర్లి వైజనాథ్—హైదరాబాద్ పాసింజరు.
2. నెం. 350 —డిటో— —డిటో—
3. నెం. 347 హైదరాబాద్—పర్లి వైజనాథ్ పాసింజరు.
4. నెం. 349 —డిటో— —డిటో—
5. నెం. 337 హైదరాబాద్—విజయవాడ పాసింజరు
6. నెం. 338 విజయవాడ—హైదరాబాద్ పాసింజరు.
7. నెం. 397 కాజీపేట—విజయవాడ పాసింజరు.
8. నెం. 398 విజయవాడ—కాజీపేట పాసింజరు.
9. నెం. 48 సికింద్రాబాద్—పూరి పాసింజరు.
10. నెం. 47 పూరి—సికింద్రాబాద్ పాసింజరు
11. నెం. 53 మద్రాసు—హైదరాబాద్ ఎక్స్ ప్రెస్.
12. నెం. 54 హైదరాబాద్—మద్రాసు ఎక్స్‌ప్రెస్.
13. నెం. 45 పూరి —హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్.
14. నెం. 51 మద్రాసు —న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్.
15. నెం. 339 డోర్నకల్ జంక్షన్—భద్రాచలం రోడ్ పాసింజరు.
16. నెం. 340 భద్రాచలంరోడ్—డోర్నకల్ జంక్షన్ పాసింజరు
17. నెం. 341 డోర్నకల్ జంక్షన్—భద్రాచలం రోడ్ పాసింజరు.
18. నెం. 342 భద్రాచలం రోడ్—డోర్నకల్ జంక్షన్ పాసింజరు.
19. నెం. 345 డోర్నకల్ జంక్షన్ —సింగరేణి కాలరీస్ పాసింజర
20. నెం. 346 సింగరేణి కాలరీస్ —డోర్నకల్ జంక్షన్ పాసింజరు

వికారాబాదు—పర్లి వైజనాథ్ స్టేషన్ల మధ్యను రాజీపేట—విజయవాడ స్టేషన్ల మధ్యను, డోర్నకల్ జంక్షన్—భద్రాచలం రోడ్ స్టేషన్ల మధ్యను, డోర్నకల్ జంక్షన్ —సింగరేణి కాలరీస్ స్టేషన్ల మధ్యను తేది: 15—11—74 తేది వరకు ఈ అవరేటన్ తొలగించబడును. నెం. 64 ఎక్స్‌ప్రెస్‌లో అదనపు థర్డ్ అవరేటన్ హైదరాబాద్ విజయవాడ మధ్య తొలగించబడును.

ఈ సెక్షనులో పర్యటించు ప్రయాణీకులు మరియు సంఘ సభ్యులు తమ అభిప్రాయాలు వ్రాసి పంపగలరని ఆశించబడుచున్నారు. ఇట్టి సలహాలు, సూచనలు, రైల్వేశాఖ పనితీరు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో ఆహారం మొదలగు విషయాలకు సంబంధించి వుండవలెనని ఆశించబడుచున్నది. ఆయా సూచనలు పరిశీలించే ఉద్దేశ్యంతో రైల్వే అధికారులు ఆయా సమావేశాలకు హాజరవుతారు.

Pub. 103/74.75

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్

ఉచిత బహుమతి పథకము

(పోస్టు ద్వారా తప్పక వంపబడును)

ఎవర్ సిల్వర్, ఫ్యాన్సీ సామగ్రి మరియు ఇతర ఉపయోగకరమైన వస్తువులు

రూ 75 విలువ గలవి రూ. 9 — లకే వస్తాయి.

ఒక్కొక్కటి రూ. 9 — విలువ గల మొదటి కి కూపనులు ఉచితము.

ఈ గొప్ప అవకాశమును వినియోగించుకొనండి.

SANTHI SALES CENTRE

8, Kulasekharar Street, Sundaram Colony, East Tambaram, Madras-600059.

దక్షిణ మధ్య రైల్వే — టెండరు నోటీసు

ఈ క్రింద తెలియచ్చిన పనికి రేటు పత్రతిలో సీలుచేసిన టెండర్లు 19—6—74 మ. 1 గంటవరకు ఈ క్రింది సంతకపుదారునికే కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	సుమారు పరిమాణము	చెల్లించవలసిన ధరావతు
1.	గట్టిదైన, చేతితో లేక యంత్రముతో పగుల గొట్టబడిన 40 ఎం ఎం గేజి గల రాతికంకరను సరఫరా చేసి రైల్వే స్థలములో లాట్లు కట్టుట (తీసుకొని వచ్చేందుకు అయ్యే రాయల్టీ ఫీజులో సహా) నడరు కంకరను కాజీపేట — బలార్షా సెక్షనులో బమ్మికుంట— ఉప్పల్ స్టేషన్ల మధ్య ట్రాకు మీదకు చేరవేయుట.	4520 ఘ.మీ	రు. 4520

ఒక్కొక్కటికి రు. 10/— వంతున (పది రూపాయలు మాత్రం) చెల్లించి టెండరు ఫారములను 11—6—1974 తేది మ. 12 గంటల వరకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి పొందవచ్చును. అటుతర్వాత స్వయంగా ఆదిగి 18—6—1974 తేది మ. 1 గంట వరకు టెండరు ఫారములు పొందవచ్చును.

డివిజినల్ సూపరింటెండెంట్,
(వర్క్స్), సికింద్రాబాద్.

Pub. 97/74—75.

ది రూరల్ ఎలక్ట్రిక్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, అనకాపల్లి.

నోటిఫికేషన్

ఇందుమూలముగా తెలియచర్చడమేమనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార సంస్థల చట్టము క్రింద రిజిస్టరైనటువంటి రూరల్ ఎలెక్ట్రిక్ కోఆపరేటివ్ సొసైటి, అనకాపల్లిచే, 1910 ఇండియన్ ఎలెక్ట్రిసిటి చట్టము, 3వ సెక్షన్ క్రింద, విశాఖపట్నంజిల్లా, అనకాపల్లి తాలూకాలో అనకాపల్లి పట్టణ మునిసిపల్ పరిహద్దులు మినహాయించి, మిగతా ప్రాంతములో విద్యుచ్ఛక్తి సరఫరా వ్యాపారము చేసుకొనుటకు లైసెన్సు మంజూరు చేయవలసిందిగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి, ప్రజాపనులశాఖ వారికి దరఖాస్తు దాఖలుచేసియున్నది.

ద్రావ్యు లైసెన్సు మరియు మ్యాపులు అనకాపల్లిలోని సై సహకారసంస్థ రిజిస్టర్డుకార్యాలయములోనూ మరియు డివిజనల్ ఇంజినీర్, ఎలెక్ట్రిసిటి (ఆపరేషన్) విశాఖపట్నంవారి వద్దనూ 1956 ఇండియన్ ఎలెక్ట్రిసిటి చట్టము 12వ సెక్షను క్రింద, ఇన్‌స్పెక్షన్ నిమిత్తము, తదుపరి చర్యలు నిమిత్తము డిపాజిటు చేయబడియున్నవి.

ఏ స్థానిక సంస్థగాని, కంపెనీ లేదా వ్యక్తిగాని సై దరఖాస్తు విషయములో ప్రభుత్వమునకు తెలియచర్చవలసిన అంశములు ఏవైనా ఉంటే, వానిని వ్రాతపూర్వకంగా సెక్రటరీ, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు వారికి ఈనోటీసు మొదటి పబ్లిషు ప్రకటించిన తేది నుండి మూడు మాసములలోగా దాఖలు చేసుకొనవచ్చును.

ఛేర్‌మన్/ కలెక్టర్.

ది రూరల్ ఎలెక్ట్రిక్ కోఆపరేటివ్‌సొసైటి లిమిటెడ్, అనకాపల్లి.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు పి డబ్ల్యు డి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి మరియు ప్రఖ్యాత సంస్థలనుండి సీలుచేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునికే కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావత (పనిలో సందు2%)	టెండర ఫారము ఖరీదు	పూర్తి చేయవలసిన కాలం
1.	మనుగూరు కోల్ ఫీల్డ్స్ వద్ద నిర్మాణము. పనులు: ధన్‌బాద్ స్టైపు క్వార్టర్లు:29నెం. హవులర్ సెట్ పికెనెం.1వద్ద 1 నెం ఫీడర్ రాబిన్ 1 నెం. సబ్ స్టేషన్ 1 నెం ఫిల్టర్‌బెడ్, సెట్లింగ్ టాంక్, పంప్‌హౌస్ } 1నెం	రు. 173,000	రు. 3460	రు. 20—00	కాంట్రాక్టు అగ్రీమెంటు తేదీనుండి 18 నెలలు

1. టెండర్లు 21—6—1974 వరకు స్వీకరించెదరు.
2. టెండర్లు 24 6—1974 మ. 12 గంటలకు తెరవబడును.
3. టెండరుఫారముల ఖరీదును అకవుంట్సు ఆఫీసర్ నెం. III వారు చెల్లించి దరిలిలా పొందిన రసీదును దాఖలుచేసి 20—6—1974 తేది వరకు అన్ని పని రోజులలోను, ఆఫీసు పనివేళలో అనగా ఉ 10 గం. నుండి సా. 5గంటలవరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్), ది ఎస్.సి. కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు వారిఆఫీసు నుండి టెండరు ఫారములు పొందవచ్చును.
4. ధరావతు డబ్బును అకవుంట్సుఆఫీసర్ నెం.III కొత్తగూడెం కాలరీస్‌వారి ఆఫీసులో నగదుగా చెల్లించవలెను లేదాగవర్నమెంటు సెక్యూరిటీ రూపంలో చెల్లించవలెను. (పిని ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పేర్న సక్రమంగాఎండార్స్ చేయవలెను) ధరావతు చెల్లించిన రశీదు లేక సెక్యూరిటీలను టెండరుకు జతపర్చి, ఆ విషయమును టెండర్లు వుంచిన సీలుచేసిన కవరు పై భాగములో స్పష్టంగా వ్రాయవలెను. ఆ విధంగాలేని టెండర్లు చెల్లుబాటుకావు. టెండింగులో వున్న బిల్లులను ధరావతు కింద అమరుకొనమనే అభ్యర్థనలు పరిశీలించబడవు.
5. కాంట్రాక్టు సాధారణ షరతులలోని 24వక్లాజును మరియు అనుబంధము "ఎ"ను కాంట్రాక్టర్ల యొక్క ప్రత్యేక గమనికకు తేవడమైనది. ఇందు గనుల ప్రాంతమునకు, అభివృద్ధి ప్రాంతములకు అన్వయించు కనీసవేతనచట్టము ప్రకారము చెల్లించిన రేట్లు పేర్కొనబడినవి (ఈ రెండు ప్రాంతములకు సంబంధించిన రేట్లు తమకు అన్వయించబడనపుడు కంట్రాక్టర్లు అభివృద్ధి ప్రాంతమునకు అన్వయించు తమ రేటును మరియు గనుల ప్రాంతములకు సంబంధించిన ఎంత ఆదనపు శాతం కోరునది తెలియ పర్చవలెను)
6. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను పూర్తిగా/పాక్షికంగా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు గల హక్కును క్రింది సంతకపుదారునికే రిజర్వు చేసుకోబడినది.
7. టెండరు షెడ్యూలులోపాటు జతపర్చిన రిజిస్ట్రేషనుఫారమును పూర్తిచేసి టెండరు పైనమే పోటాటుపంపి కంట్రాక్టర్లు ఎస్. సి. కంపెనీ లిమిటెడ్ వద్ద తమ పేర్లు రిజిస్టరు చేసుకోవలెను.

జనరల్ మేనేజర్,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు, బమ్మిలేరు.

కొత్తగూడెం కాలరీస్
తేది: 21—5—74

EDUCATIONAL

Modern (Allopathic) Medicine Theory&Practical కోర్సులు జరుగుచున్నవి. AMTC 30, నల్లప్పనాయకీయార్ వీధి, మద్రాసు- 21.

ప్రింటింగు మిషనరీ అమ్మకము

మంచి కండిషన్‌లో, రైజర్‌తో సహా గల డబుల్ రాయల్ డాబన్ సీలింగరు విక్రయ అమ్మబడును. వివరములకు: బాక్సునెం:1775, ఆంధ్రపత్రిక, మద్రాసు, 600001.

జ్యోతిషము

మంత్రమూర్తి, జ్యోతిష్యకవర్తి, త్రికాలవేది, ప్రొఫె. కె. ఆంజి-ఆంజనేయ 83నుబేదారు పేట, నెల్లూరు. పూర్ణజాతకం, 7 (నళ్లలు, గాంధిజాతకం ఒక్కొక్కటి రు. 10.

విద్యావిషయము

"స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్— స్త్రీ సేవామందిర్, అశోక్‌నగర్, మద్రాసు83. విద్యార్థినులకు టైలర్, షార్ట్‌హాండ్, ఆఫీసు టెక్నీ, రేడియోల మరమ్మతు, తయారింపు, కుట్టు, ఎంబ్రాయిడరీ, నీట, గాత్రపు పాటలలో క్రమశిక్షణ యీయబడును. ప్రభుత్వ సర్టిఫికేట్‌పరీక్షలకు అనువైన తర్ఫీదు— పనుల గృహపుపర్చాట్సు కూడా గలవు. ప్రాస్పెక్టసుకు రూ. 3—50

కావలెను

తెలుగు లెక్కలు వ్రాయుటలో అనుభవము కలిగి మద్రాసులో జార్జిటవును సమీపములో కాపురముండి డిపాజిట్టు కట్టగల స్త్రీ లేక పురుష క్యాషియరు కావలెను. అర్యర్థులు దరఖాసు, సర్టిఫికేట్లతో 16—6—74 తేది ఆదివారం ఉదయం 9 నుండి 12 గంటల మధ్య స్వస్తిక్ ఏజెన్సీ, 165, గోపండప్ప నాయకన్ వీధి, మద్రాసు—1. యందు ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

ఉచితము

శక్తివంతమైన 3 బ్యాండ్ ఆల్‌వర్స్ "టెలి— సమర" ట్రాన్సిస్టర్ రేడియో వెలకు రు. 5/— మాత్రమే చెల్లించి పొందవచ్చును. దీని ధర రు. 195/— 2యేండ్లు పూచీ. ప్రతి సెట్టుతో ఒక ఉచిత బహుమతి. ఇంగ్లీషు లేక హిందీలో ఆర్డరు పంపండి.

LITZ AGENCIES (DAP)
Post Box No. 126, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారెస్టు డిపార్టుమెంటు

అడవి వలసాయముల వేలం

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనులు చెందిన గుర్లం, పార్వతీపురం టింబరు, వంటచెరకు, ఫారెస్టు ఫుడ్ కూపులు ఎగయిరా నం. 1974—75 రంగకు తుదిసారిగా తే. 14.6.74 ఉదయం 11 గంటలకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు ఆవరణలో శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరువారు లేక వారిచే నియమింపబడిన వారు బహిరంగముగా వేలం వేయుదురు. వేలం గుత్తల పూర్తి వివరములు, వేలం నోటీసు షరతులు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు వారి నుండి ఆఫీసు దినములలో ఆఫీసు పనివేళలో కాలమందు స్వయముగా గాని, పోస్టుద్వారా గాని తెలిసికొనవచ్చును.

(సం) ఆర్. అప్పారావు.
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
శ్రీకాకుళం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు రహదారులు మరియు భవనములశాఖ

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు

టెలిఫోను నెంబరు: 1085.

సవరణ నోటీసు

నెంబరు. 11422/III 74తేది24.5.74

చిట్ టెండరు నోటీసు నంబరు 5/74—75 తేది 25—4—74 నకు గాను సవరణ.

పైన ఉదహరించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది సరులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 31—5—1974 నుండి 21—6—1974 తేదికి పొడిగించడమైనది.

1. మద్రాసు—చిత్తూరు—బెంగుళూరు రోడ్డు మైలు 87 5 వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణము చేయుట.

టెండరు షెడ్యూలు కొరకు ధరఖాస్తుల తేది 13—6—1974 సాయంత్రం 5 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేది, 14—6—74 నుండి 17—6—74 వరకు ఆఫీసు పనివేళలో కాంపరిసిరులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

పి.ఆర్—ఇరిగేషన్ నిబంధనలలో ఏలాంటి మార్పులు లేవు.

సబ్మిట్ చాడవి మెహిదుబుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

రంగూన్ వద్ద ప్రదర్శకులపై సైనికులకాల్పులు: 22మంది మృతి

సింగపూర్, జూన్ 9 : రంగూన్ సమీపంలోని ఒక జువళి మిల్లువద్ద, ఒకరేవువద్ద గురువారంనాడు ప్రదర్శనలు జరిపిన జనంపై బర్మా సైనికులు కాల్పులు జరుపగా 22 మంది మరణించారనీ, మరో 16 మంది గాయపడ్డారనీ బర్మా రేడియో నిన్న రాత్రి తెల్పింది.

అల్లరి మూకలు అధికారుల ఉత్తర్వులను నిర్లక్ష్యంచేసి చెదరిపోకపోవడంవల్ల గత్యంతరం లేక సైనికులు తుపాకి కాల్పులు జరుపవలసి వచ్చిందని రేడియో వివరించింది.

ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగి పోగాండటం, ఉద్యోగాలకు భద్రత కొరవడుతూండటం కార్మికులలో అశాంతికి దారి తీసింది. బియ్యం కోటా పెంచాలని కూడా కార్మికులు కోరారు.

రంగూన్‌లోనూ, ఎగువ బర్మాలోని పట్టణాలలోనూ పరిస్థితి ఛిన్నాభిన్నమై మామూలు స్థితికి వచ్చిందని బర్మారేడియో వివరించింది.

రంగూన్ ప్రాంతంలో అన్నిరకాల ప్రదర్శనలను నిషేధిస్తూ ప్రభుత్వం గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పాటశాలలను, విశ్వవిద్యాలయాలను నిరవధికంగా మూసివేశారు.

రంగూన్, మాండలేలోని పాటశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థులను ఇళ్లకు తరలించేందుకు నిన్న ప్రత్యేక రైలుబండ్లను వినియోగించారు.

జయప్రకాశ్ మార్గానికి వినోబా వైముఖ్యం

నాగపూర్, జూన్ 9 : బీహార్ శాసనసభ రద్దుకు శ్రీ జయప్రకాశ్ నారాయన్ తీసుకుంటున్న చర్యలను సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా అనుమతించనట్లు తెలియవచ్చింది.

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. పి. సాతే ఆచార్య వినోబాతో మొన్న గంట చర్చ జరిపారు.

చిత్తశుద్ధిగల శ్రీ జయప్రకాశ్ తప్పును త్వరలోనే గుర్తిస్తారని ఆయనే చక్కదిద్దుకుంటారని శ్రీ వినోబా భావించినట్లు శ్రీ సాతే చెప్పారు.

ఈనెల మూడవవారంలో శ్రీ జయప్రకాశ్ నారాయన్‌ను కలుసుకోవడానికి సర్వోదయ నాయకుడు ఎదురుచూస్తున్నారు.

అధికధరల సమస్య పరిష్కారానికి, అవినీతిని నిర్మూలించడానికి బీహార్‌లో ప్రారంభించిన ఆందోళనలవంటివి సహాయ పడవని ఆచార్య వినోబా అన్నట్లు శ్రీ సాతే వివరించారు. గుజరాత్‌లో అలాంటి ఆందోళన వల్ల, శాసనసభ రద్దుకు దారితీసిందన్నారట.

భీమవరం - హైదరాబాద్ సూపర్ ఎక్స్‌ప్రెస్

భీమవరం, జూన్ 9 : భీమవరం నుండి హైదరాబాద్‌కు సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును రోడ్డు రవాణా సంస్థవారు యిటీవల ప్రవేశపెట్టారు. శ్రీ కూరిసేటి సత్యనారాయణమూర్తి ఈ సర్వీసును ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జి. ఎస్. రామభద్రరాజు అధ్యక్షత వహించారు. డివిజనల్ మేనేజరు శ్రీ టి. వి. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ జహురుద్దీన్ జిల్లా మేనేజరు వందన సమర్పణ చేశారు. భీమవరంలో సాయంత్రం బయలుదేరే ఈ బస్సు మరు రోజు ఉదయం హైదరాబాద్‌కు చేరుతుంది. స్వ.వి.

మంత్రులపై ఆరోపణల దర్యాప్తు: పశ్చిమ బెంగాల్ నిర్ణయం

కలకత్తా, జూన్ 9 : ముఖ్యమంత్రి సహా ఏ మంత్రిపైనయినా అవినీతిఆరోపణలువుంటే వాటిని విచారించడానికి సంఘాన్ని నియమించడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

దర్యాప్తు సంఘం చట్టం క్రింద ఏకసభ్య సంఘంను నియమిస్తారని ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ పత్రికా విలేకరులకు చెప్పారు. రాష్ట్రంకు చెందని పని చేస్తున్న జడ్జీగాని, పదవీ విరమణచేసిన న్యాయమూర్తినిగాని నియమిస్తారు. నెలలో నివేదిక సమర్పిస్తారు. ప్రధాని శ్రీమతిఇందిరా గాంధిని కలుసుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ రాయ్ ఢిల్లీ వెడుతున్నారు. ఆయన నేటి రాత్రికి తిరిగి వస్తారు. న్యాయమూర్తి పేరును ఆరువాత ప్రకటిస్తారు.

యువజనకాంగ్రెసు, చత్రపరిషత్‌వారు తొమ్మిదిమంది మంత్రులపై బంధుప్రీతి, అవినీతి, అసమర్థతలకు సంబంధించిన పరస్పర ఆరోపణలు చేశారు.

నిజాయితీగల మంత్రివర్గం పనిచేయడం తమ లక్ష్యమని మంత్రులకు అపఖ్యాతి తెచ్చే యత్నంను తీవ్రంగా పరిగణించవలసివుందని ముఖ్యమంత్రి అన్నారు.

దర్యాప్తు సంఘం నివేదికలో ఏ మంత్రి అయినా అవినీతిగా వర్తించినట్టు తేలితే వారు తలవొగ్గవలసి వస్తుంది. ఆరోపణలు యదార్థంకావని సంఘం భావిస్తే ఆరోపణలుచేసిన వారిపై క్రమ శిక్షణ చర్య తీసుకుంటారన్నారు.

బుణ సహాయ దేశాల సభలో భారత్‌కు చిక్కురాదు: బ్రిటన్ భావం

లండన్, జూన్ 9 : భారతదేశానికి ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి ఏర్పాటుచేసిన పారిస్‌లో జరుగనున్న భారత బుణదాతల సంఘ సమావేశంలో జరిపే చర్చలు భారత అణుశక్తి పరీక్ష అడ్డుపడ్డాయని బ్రిటన్ భావించడం లేదు.

అయితే ఆ సమావేశంలో కెనడా, పశ్చిమజర్మనీ, నెదర్లాండ్స్ ఇతర దేశాలు ఈ విషయం ప్రస్తావించే అవకాశం లేకపోలేదని, కాని ఇటువంటి అభ్యంతరాలు లేవనెత్తడం ఆ దేశాలు భారతదేశం పట్ల తమకుగల స్నేహపూర్వక ధోరణి మరికొంత సహాయం అందించడానికి దారితీసే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలలో నమ్మకం కలిగిస్తుందని ఇక్కడ అధికారవర్గాలవారు తెల్పారు.

బ్రిటన్‌కు సంబంధించినంతవరకు తాము ఇక్కడ సమావేశమైనది భారతదేశం అభివృద్ధికి సహాయం అందజేయవలసిన అవసరం గూర్చి చర్చించడానికేగాని, రాజకీయ వ్యవహారాలను చర్చించడానికికాదని సమావేశంలో పాల్గొనే ఇతర దేశాలకు నమ్మకంకల్పించడానికి అధికారులిస్తున్నారు.

భారతదేశానికి సహాయం అందజేయడంలో బుణదాతలు చెప్పినట్టు సర్వత్రతో పట్టే లేదా పోనీ సమయాన్ని కూడా కుదించి, అతి త్వరలో బుణదాతల్లో కొత్తగా ఏర్పడిన పరిస్థితులు పరిష్కరించడానికి ఇక్కడ అధికారవర్గాలవారు తెల్పారు.

ప్రశ్నాపత్రం కఠినంగా ఉన్నదని గుజరాత్‌లో పరీక్ష ఎగవేత

అహ్మదాబాద్, జూన్ 9 : బి. కాం. మూడవ సంవత్సరం పరీక్షకు హాజరవుతున్న దాదాపు 4600 మంది గుజరాత్ విశ్వవిద్యాలయం విద్యార్థులు నిన్న "ఆడిటింగ్"లో ప్రశ్నాపత్రం చాలా కఠినంగా ఉన్నదని అంటూ పరీక్ష వ్రాయడానికి ప్రయత్నించకుండానే బయటకు వెళ్ళిపోయారు. వారు ఒక కాలేజీలో కుర్చీలు బల్లలు ధ్వంసం చేశారు. విశ్వవిద్యాలయం భవనం పై రాళ్ళురువ్వారు.

కోపోద్రిక్తులైన విద్యార్థులు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఐదు బస్సులను దారి మళ్ళించారు. వాటిలో రెండింటిని గుజరాత్ విశ్వవిద్యాలయం వద్దకు తీసుకువెళ్ళారు. మిగతావాటిని రోడ్డు మీద విడిచిపెట్టారు.

రెండు బస్సులు ధ్వంసమయ్యాయనిమునిసిపల్ రవాణా సంస్థ అధికారులుతెల్పారు.

శ్రీ బి. వి. మృతికి రాష్ట్రపతి విచారం

న్యూఢిల్లీ, జూన్ 9 : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మరణం పట్ల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మూడు దశాబ్దాలుగా తనకు శ్రీ సుబ్బారెడ్డితో సన్నిహిత పరిచయం కలదని ఆయన మృతివల్ల దేశం గొప్పకార్యకర్తనుకోల్పోయిందని శ్రీ గిరి తమ సంతాపసందేశంలోపేర్కొన్నారు.

చెన్నారెడ్డి విచారం

హైదరాబాద్, జూన్ 9 : శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మృతిపట్ల సంతాపం తెలుపుతూ మాజీమంత్రి డా. చెన్నారెడ్డి నిన్న ఒక సందేశం పంపుతూ సర్గీయ సుబ్బారెడ్డి 40 సంవత్సరాలుగా ఆంధ్రులకు సేవచేసిన గొప్ప వాయకుడని పేర్కొన్నారు.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ

హైదరాబాద్, జూన్ 9 : శ్రీ సుబ్బారెడ్డి మరణవార్త విని దిగ్భ్రాంతి చెందామని ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుని, పరిపాలనా దక్షుని, వాక్పటుని, ప్రజాసేవకుని రాష్ట్రం కోల్పోయిందన్నారు. రాష్ట్రానికి ఆయన ఎనలేని సేవ చేశారన్నారు.

శ్రీ జైల్‌సింగ్

చండీఘర్, జూన్ 9 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మృతి పట్ల పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ విచారం వ్యక్తపరచారు. ప్రముఖ దేశభక్తుడు, రాజకీయవేత్త అని శ్రీ సుబ్బారెడ్డిని ప్రస్తుతించారు.

తెలంగాణా పక్షపాతులుపోరాట కమిటీవారు శ్రీ టాకూర్ ప్రాదయనాథ్‌సింగ్, తెలంగాణా విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రజా హుస్సేన్ అజాద్‌లు తమ విచారం వెలిబుచ్చారు. శ్రీ సుబ్బారెడ్డి సేవలు ప్రశంసించి శ్రద్ధాంజలి ఘటించారు.

అంత్యక్రియలకు హాజరు కావడానికి శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ కోయిలకుంట్ల వెళ్లారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మృతిపట్ల శ్రీ తమ్మినేని సాపారావు విచారం వెలిబుచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి మరణవార్త దిగ్భ్రాంతిని కలుగచేసిందని, రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నుంకల నత్యనారాయణ అన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మృతికి హరిజన, గిరిజన మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఆదయ్య విచారంవ్యక్తపరచారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రామదేవ్ శ్రీ సుబ్బారెడ్డి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. శాసన సభపతిగా ఆయన సేవలను ప్రశంసించారు.

న్యాపతి సత్యనారాయణ సంఘం వారు తమ సంతాపం తెలియ జేశారు. కాచిగూడాలోని కార్యాలయంపై పతాకాన్ని అవనతంగావించారు. శ్రీ సుబ్బారెడ్డి పెద్దమనిషి అని సంఘం అధ్యక్షుడు శ్రీ అబుల్‌హసన్ అన్నారు.

జి. లచ్చన్న

స్వతంత్రపార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ లచ్చన్న తమ సంతాపం తెలుపుచూ ప్రముఖ స్వాతంత్ర్యయోధుడని కోల్పోయామన్నారు. వారుతేని లోటు తీరనిదన్నారు.

కర్నూలుకు భౌతిక కాయం రాక

కర్నూలు, జూన్ 9 : ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని తీసుకువస్తున్న శకటం ఉదయం 11.10 గం.లకు యిక్కడ ప్రభుత్వ అతిథిగృహం వద్దకు చేరింది. పోలీసు వాయిద్యం వాయించారు. వరండాలో భౌతికకాయాన్ని ఉంచారు. సుబ్బారెడ్డి భార్య, ముగ్గురుకుమారులు, మనుమలు వెంట వున్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. కోనలరావు సుబ్బారెడ్డి భౌతికకాయంపై ఉత్తరీయం వుంచారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసరావు, పకిష్ అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, శ్రీయుతులు మద్దూరి సుబ్బారెడ్డి, దామోదరంమునిస్వామి, పి. రహిమాన్ ఖాన్, ఎం. శేషన్న, కె. ఇ. మాదన్న, శేషశయనరెడ్డి, శాసనసభ్యులు పంచాని రామన్న, రఘురామిరెడ్డి, నాగలక్ష్మి రెడ్డి, వెంగళరెడ్డి, పి. వి. కృష్ణారెడ్డి, పలది రామయ్య, బి. జి. యల్లయ్య, రామలింగయ్య, అబ్దుల్ సలాంఖాన్ ప్రభృతులు భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. 12 గంటల తరువాత అంత్యక్రియలకోసం శవాన్ని కోయిలకుంట్లకు తీసుకువెళ్ళారు. స్వ.వి.

భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 246 పరుగులు: గవాస్కర్ సెంచరీ

మాంచెస్టరు, జూన్ 9 : నిన్న ఆట ముగియడానికి 35 నిముషాల ముందుగా భారత్ జట్టు తన మొదటి యిన్నింగ్సులో 246 పరుగులుచేసి ఆల్ ఔట్ అయ్యారు.

గవాస్కర్ 101, విశ్వనాథ్ 40, ఆబిద్ ఆలి 70 పరుగులు సాధించారు. నిన్న ఆట మూడవ రోజు.

భారత్ — ఇంగ్లండ్ జట్టుల మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో నిన్న మూడవరోజు ఆట ముగిసే సరికి ఇంగ్లండుజట్టు తన రెండవ యిన్నింగ్సులో ఒక వికెట్ నష్టానికి 18 పరుగులు చేసింది.

భారత జట్టు మొన్న తమ మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 25 పరుగులు చేసింది.

ఫైజాబాద్ జిల్లా గ్రామంలోహరిజనులపై అత్యాచారం

ఫైజాబాద్, జూన్ 9 : ఫైజాబాద్ జిల్లా ముక్నాపూర్ గ్రామంలో హరిజన కుటుంబ సభ్యులను అగ్రకులాలకు చెందిన వారు బాగా కొట్టినట్టు యిక్కడకు చేరిన సమాచారంనుసరించి తెలుస్తున్నది.

వేరక్కులు బలవంతంగా యింట ప్రవేశించి తమను నిర్దాక్షిణ్యంగా కొట్టారని హరిజనులు ఫిర్యాదు చేశారు. ఒక మహిళకు గర్భ విచ్ఛిత్తి అయిందన్నారు. ఉచితంగా చాకిరి చేయడానికి నిరాకరించినందున ఖందాసా గ్రామ ప్రముఖ సబ్‌యిన్‌స్పెక్టరు సమక్షంలోనే తమను కొట్టారని ఎనిమిదిమంది హరిజనులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఒక హరిజనుని అతని కుటుంబం వారిని యింటి నుండి వెళ్ళకొట్టారని కూడా ఫిర్యాదు చేశారు.

రైలు—బస్సు ఢీ: ముగ్గురి మృతి; పలువురికి గాయాలు

బొంబాయి, జూన్ 9 : ఉదయపూర్‌కు సుమారు 50 కిలో మీటర్ల దూరంలో సబ్బీమ రైల్వేలోని కెరోడా—వల్లభనగర్ స్టేషన్ల మధ్య కావలాదారులేని ఒక రైల్వేగేటువద్ద నిన్న ఒక బస్సు రైలు బండిని ఢీ కొనగా ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

సాయంత్రం 5.30 గంటలకు సంభవించిన ఈ ప్రమాదంలో ఇంకా చాలామంది గాయపడినట్లు, ఇక్కడ రైల్వే ప్రధానకార్యాలయానికి నిన్న రాత్రి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

నాటుసారా త్రాగిన ముగ్గురు యువకుల మృతి

కాన్పూరు, జూన్ 9 : ఇక్కడకు సుమారు 24 కిలో మీటర్లు దూరంలోని ఉన్నల్ లోని ఒక దుకాణంలో నాటుసారా త్రాగిన ముగ్గురు యువకులు మరణించారని ఇక్కడ అధికారవర్గాల వారు తెల్పారు.

పాక్ రక్షణవ్యయం రు. 135కోట్లు పెంపు

న్యూఢిల్లీ, జూన్ 9 : 1974—75 సంవత్సరంలో పాకిస్తాన్ రక్షణ వ్యయం దాదాపు రు. 135 కోట్ల మేరకు పెరుగుతుంది.

M.P. CO. PVT. LTD.

శంఖు మార్కు లుంగీలు చేతి రుమాళ్లు

MADURAI PALLIYAKAT COY. LTD. MADRAS.

REGD. TRADE MARK

నేటి కాలం బాలికలు & యువకులు మా లుంగీలనే ధరించుటకు యిష్టపడెదరు.

ఉత్పత్తిదారులు:
మద్రాస్ పళయకాట్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ వీధి, మద్రాస్-600001
57, రవీంద్ర సారణి, కలకత్తా-700001

chari

నలుగురు సాధువులకు జీవిత ఖైదు: ఆలంగర్ సామూహిక హత్య కేసులో సెషన్సు జడ్జి తీర్పు

ఫిరోజ్‌పూర్, జూన్ 9: గత నవంబరు మాసంలో ఆలంగర్ గ్రామంలో దారుణంగా హత్యావించబడిన 13 మంది గ్రామీణులలో ఒకరైన కాజాసింగ్ అనే వ్యక్తిని చంపారన్న ఆరోపణపై ఫిరోజ్‌పూర్ జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ పి. పి. సైనీల్‌కుర్తీ వర్గానికి చెందిన నలుగురు సాధువులకు జీవితఖైదు విధించారు.

బల్వీర్‌సింగ్, సుఖ్జాన్‌సింగ్, సరంజన్ సింగ్, బల్వంత్‌సింగ్ అనే నలుగురు సాధువులు ఈ శిక్ష పడింది. మిగతా ముగ్గురు నిందితులను జడ్జి విడుదలచేశారు.

గత నవంబరు 25వ తేదీన సాయుధులైన సాధువులు బగేల్‌సింగ్ అనే తమ నాయకుడు ఆధ్వర్యాన ఆలంగర్ పై దాడిచేసి పురుషులు, స్త్రీలు, పిల్లలు సహా 13 మందిని హతమార్చారు. మరో 14 మందిని గాయపరచారు. పోలీసులు ఈ సందర్భంలో 143 మంది సాధువులను అరెస్టు చేశారు. సాధువుల కార్యకలాపాలను గ్రామీణులు ఆక్షేపణ చేయడం దరిమిలా వారు గ్రామంపై దాడి జరిపారు.

తదనంతరం విధ్వంసం నుండి తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నించగా బగేల్‌సింగ్‌ను, ఆయన సహచరులలో ఒకరిని పోలీసులు తమ తుపాకులతో కాల్చి చంపారు.

——:o:——

కొడుకును చంపిన తల్లి

పాలకొల్లు, జూన్ 9: కుటుంబ తగాదా కారణంగా గత సోమవారం రాత్రి యిక్కడకు సమీపంలోని ఈపురుపాలెం వద్ద పేక్ అబ్దుల్ రహమాన్ 30 ఏండ్ల వ్యక్తి హత్యగావింపబడ్డాడు. ఈ హత్యతో అతనితల్లికి, ఇద్దరు కొడుకులకు సంబంధం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

తర్వాత అతడు ఆత్మహత్యచేసుకున్నాడని అభిప్రాయం కలుగజేసే ఉద్దేశంతో వారు ఆత్మహత్యకాయాన్ని తీసి కనబెల్లి సమీపంలోని కొబ్బరితోటలో ఒక చెట్టుకు వ్రేలాడగట్టారనికూడా చెప్పబడుతోంది, పరారీలో వున్నట్లు తెలిసింది (స్వ.వి.)

డాక్టర్ సత్యనారాయణ విదేశ పర్యటన

విజయవాడ, జూన్ 9: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన వివిధ రాష్ట్రాలకు చెందిన 21 మంది వైద్యులు గల ప్రతినిధివర్గం వైద్య చికిత్సలో ఆధునిక పద్ధతులను పరిశీలించడానికి ఈ నెల 11 నుంచి 26వ తేదీవరకు అమెరికా, కెనడాలలో పర్యటనకు వెడుతున్నది.

ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్. సత్యనారాయణను వారిసతీమణి శ్రీమతి మాడాపాటిని ఆతిథ్య సంఘం వారు నేడిక్కడ దుర్గాభవన్ హాలులో సత్కరించి ఘనంగా వీడ్కోలు చెప్పారు.

ఈసభకు అధ్యక్షతవహించిన రాష్ట్రవిద్యాశాఖ మంత్రి శ్రీ పుచ్చలపల్లి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ డాక్టర్ సత్యనారాయణ విదేశయాత్ర జయప్రదం కావాలని శుభాశీస్సులు తెలిపారు.

విరియాత్ర ఫలప్రదం కావాలని ఆకాంక్షిస్తూ శ్రీయుతులు టి. వి. ఎస్. చలపతిరావు, శాసన సభ్యులు దమ్మాలపాటి రామారావు, ఆన్‌ఎఫ్‌ఫిషా, పాటిబండ్ల సుందరరావు, విశ్వనాథం, వి. వి. నరసింహారావు, బి. వి. ఆర్. కుటుంబరావు, బి. ఎస్. రావులు ప్రసంగించారు.

తనకు జరిగిన సత్కారానికి డాక్టర్ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తొలుత డాక్టర్ డి. పరాత్పరరావు సభికులకు స్వాగతం చెప్పారు.

భారతీయ వైద్య ప్రతినిధివర్గం స్వదేశానికి తిరిగి వచ్చేటప్పుడు బ్రిటన్, తదితర ఐరోపాదేశాలలో కూడా పర్యటిస్తుంది.

పీరాల పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. బమరయ్య దర్యాప్తు జరిపి, హతునివతరి గాస్‌బిని అరెస్టుచేశారు. హతుని సోదరులిద్దరూ పరారీలో వున్నట్లు తెలిసింది (స్వ.వి.)



ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఢిల్లీలో ఈనెల 6వ రాష్ట్రపతి శ్రీ గిరిని కలుసుకున్నారు.

పెన్నకు కృష్ణనీటి మళ్లింపు: రాష్ట్రప్రభుత్వ పరిశీలన

నెల్లూరు, జూన్ 9: కృష్ణాజలాలను పెన్నానదిలోకి మళ్లించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుందని కోస్తా ఆంధ్రప్రాంతం అభివృద్ధి సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథ రామిరెడ్డి చెప్పారు.

ఇటీవల కలయకాగొల్లు గ్రామంలో "జక్కా బలరామిరెడ్డి రక్షిత మంచినీటి సరఫరా పథకాని"కి శంకుస్థాపన చేసి మాట్లాడుతూ బదవ పంచవర్ష ప్రణాళికాకాలంలో సోమశిల ప్రాజెక్టు ప్రథమ దశకు రు. 17 కోట్లు మంజూరు చేయటం జరిగిందని ఆయన అన్నారు. బదవపంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రజా సంక్షేమార్థం కనీస అవసరాల కార్యక్రమాలను చేబట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌కు రు. 600కోట్లు అవసరమన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటనపై ఈశ్వరరెడ్డి విమర్శ

ప్రొద్దుటూరు, జూన్ 9: ట్రిబ్యునల్ కేటాయించిన 800 టీఎంసీ ఘనపుటడుగులనీటిని వినియోగించుకున్న తరువాత కూడా కృష్ణానదిలో లభ్యమయ్యే మిగులు జలాలెంతో తేల్చేందుకుగాను ప్రత్యేక సంఘం నియమించబడు తుందని శ్రీశైలం ప్రాజెక్టు పని పూర్తి అయిన తరువాత మిగులు జలాల సమస్య పుట్టనట్టవుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యిటీవల శ్రీశైలంలో విలేఖరుల సమావేశంలో చేసిన ప్రకటనను పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి విమర్శించారు.

ముఖ్యమంత్రి పై విధంగా అనడం రాయలసీమకు కృష్ణా జలాల మళ్లింపును ఆరేడేండ్లు వాయిదా వేయడమేనని, కృష్ణా జలాల మళ్లింపు ఆవశ్యకతను వెనక్కు నెట్టడమేనని శ్రీ ఈశ్వరరెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

——:o:——

విజయనగరంలో వెండి, బంగారం వర్తకం బంద్

విజయనగరం, జూన్ 9: పోలీసులు తమను వేధిస్తున్నారని పేర్కొంటూ లంచం కు సరుగా స్థానిక బంగారు నగల కులు మొన్న క్రయ విక్రయాలను నిలిపి వేయడంతో వెండి, బంగారు నగల విపణిలో లావాదేవీలు స్తంభించి పోయాయి. పోలీసులు ఇటీవల దాడులేర్పరిచి జగన్నాథం అనే వర్తకునిని అరెస్టు చేసి 30 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసింది. అంతే పోలీసులు ఒత్తిడి చేసి లంచాలు తీసుకుని తమ దాడులతో తక్కువ బంగారం పొరిపిట్లు చెబుతున్నారని, కొన్ని సందర్భాలలో లంచం తీసుకుని, పట్టబడకోన్న బంగారాన్ని యిచ్చేస్తున్నారని వర్తకులు ఆరోపిస్తున్నారు. స్వ.వి

ఉపముఖ్యమంత్రి ఆఖరురోజుల భావాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని ఆంధ్రపత్రిక ప్రతినిధి బుధవారం నాడు కలుసుకుని వారి యోగక్షేమాన్ని విచారించగా తమ ఆరోగ్యం దివ్యంగా వుందని, పచ్చిన కాగితాలు పచ్చినట్టు ఉత్తర్వులు వెంట వెంటనే జరిపించి వేస్తున్నామన్నారు. తాము అస్వస్థులుగా వుండి ఎవ్వరినీ చూడటం లేదన్న మాట సత్యదూరమని, రెండు రోజుల క్రితమే కోయిలకుంట నుంచి వ్యవసాయపు పనులు చూసుకు వచ్చామని తెలిపారు. తాము నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ పరిపాలనను గూర్చి ప్రస్తావిస్తూ ఢిల్లీ వెళివచ్చినప్పుడు పనకు కేటాయించిన ఎరువులు ఎలా రావడం లేదో చెప్పారు. రైతుల అవసరాలు, కేంద్రం యొక్క ఉదాసీనత, వారు అన్న మాట ప్రకారం సదరన్ పోవడం యెడల తమ ఆందోళనను ఆయన వెల్లడించారు.

ముఖ్యమంత్రికి, తమకు పుష్ప సుపుత్ర సంబంధాలను గూర్చి ముప్పుటిసూత్రాల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షులను, సభ్యులను ఏ విధంగా ఉభయులూ సంప్రతించినదీ వివరించారు.

రైతులకు కార్డుల పై ఎరువులు పుష్కలంగా పంపే ఏర్పాటు గురించి వివరంగా ముచ్చటించారు.

ఉపముఖ్యమంత్రి అప్పుడప్పుడు లస్సస్థులుగా వుంటూ వచ్చినా, వారి ప్రత్యుత్సాహం ఇంకా సన్నిహితంగా వున్నదని, వారికే గాక వారి సన్నిహితులకు కూడా అంతు పట్టలేదు. వారికి ప్రత్యుత్సాహం అత్యంత ఆశ్చర్యంగా దాపురించింది.

శ్రీ దేవరాజ్ అర్సు

బెంగుళూరు, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి మరణపట్ల కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్సు విచారం వ్యక్తపరచారు.

శ్రీమతి నందినీశతపథి

భువనేశ్వర్, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మృతిపట్ల ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపతి విచారం వ్యక్తపరచారు. పరిపాలనా దక్షుడు అని ప్రశంసించారు.

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు విస్తృత పథకాలు

("స్వదేశీయ విలేఖరి")

వీరాల, జూన్ 9: ఎక్కడ ఏ పరిశ్రమలు స్థాపించటానికి అనువుగా వుంటుందో అక్కడికివెళ్లి, పరిశ్రమ స్థాపనకుగల అవకాశాలు పరిశీలించి, తగిన సలహాలు అందచేసి, పరిశ్రమలను అప్పటి అప్పటే రిజిస్టరు చేయాలని అందుకుగాను పరిశ్రమల సెమినార్లు ఏర్పాటు చేస్తున్నట్టు, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల డైరెక్టరు శ్రీ పి. యస్. కృష్ణన్ తెలియచేశారు.

ఆ మొన్న రాత్రి బాపట్లలో అవుత్సాహిక పరిశ్రమవేత్తల సమావేశంలో శ్రీ కృష్ణన్ తెలియచేశారు. ఈ పథకం క్రింద చిన్న, మధ్య తరగతి పరిశ్రమలాభాధికారులు, స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, కేంద్ర చిన్న తరహా పరిశ్రమ అధికారులు జాతీయం చేయబడిన బ్యాంకుల అధికారులు సుమారు 11 మంది ఈనెల 3వ తేదీనుండి 6వ తేదీ వరకు సెమినార్ జరిపి, సుమారు 100 మందితో సంప్రతింపులు జరిపి 36 రకాల పరిశ్రమలను నెలకొల్పటానికి అంగీకరించారు. ఇందులకు రు. 387.23 లక్షలు పెట్టుబడి కావలసియుంటుంది. సుమారు 1100 మందికి ఉపాధిలభిస్తుంది. ఈ పరిశ్రమలకు కావలసిన సిమెంటు, ఇనుము, లైసెన్సు మొదలగునవి డిపార్టుమెంటు ద్వారా లభిస్తాయి. గత సంవత్సరం తిరుపతిలో జరుపడిందని, ఈ సంవత్సరం బాపట్లను ఎన్నుకొన్నామని డైరెక్టరు తెలియచేశారు.

36 కుగాను 28 చిన్నతరహా యూనిట్లను అక్కడికక్కడే రిజిస్టరుచేసినట్టు, డిప్యూటీ డైరెక్టరు శ్రీ బి. ఏ. ఆర్. సోమయాజులు అన్నారు. బాపట్ల కాలేజీ ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఎస్టేటు స్థాపనకు 50 ఎకరాల అడవి ప్రాంతం ఎంపిక చేయబడిందని, 10 మంది, ఒక్కొక్కరు రు. 1000 లు డిపాజిట్ కట్టి ఎస్టేటులో చేరటానికి ముందుకు వచ్చినట్లు ఆయన తెలియచేశారు.

స్టూవర్టుపురం ఎరుకలవారికి పరిశ్రమలు

నేరాలుచేసే అలవాటుకు స్వస్తి చెప్పి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని ముందుకు వచ్చిన బాపట్లతాలూకా స్టూవార్టుపురం ఎరుకలవారికి వీరాల తాలూకాలోని ఈపురుపాలెం కాలనీలో ఎరుకలవారి జీవనోపాధికొరకు, బీడీ, అగరుబత్తి, రబ్బరు బెలూన్లు, అట్టలు మొదలగు పరిశ్రమలు స్థాపించనున్నట్లు, అందుకుగాను రు. 8.43 లక్షలు పెట్టుబడి పెట్టనున్నట్లు, సుమారు 550 మందికి జీవనోపాధి లభ్యమవుతుందని డైరెక్టరు తెలియ చేశారు.

ప్రస్తుతం 200 మందికి వేటపాలెంలోని బీడీ అగరుబత్తి కార్ఖానాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. తర్వాత వీరు తయారుచేసే వస్తువులను వేటపాలెంవారు కొంటారు.

ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన 6 యువకులకు హైదరాబాద్‌లోని పరిశ్రమలలో ఉద్యోగం వెంటనే ఇప్పిస్తున్నట్లు, వారికివ్వే జీతంలో 50 శాతం ప్రభుత్వం సబ్సిడీ క్రింద ఇస్తుందని డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్. జయచంద్రుడు తెలియచేశారు. వీరికేగాక చదువుకొని నిరుద్యోగులుగా వున్న మరొక 25 మందికి స్వయం ఉపాధి సౌకర్యాలు కల్పిస్తున్నట్టు కూడా ఆయన తెలియచేశారు.

స్టువర్టుపురంలో జరిగిన సమావేశంలో డైరెక్టరు ఇతర అధికార్లతోపాటు శాసన సభ్యుడు శ్రీ కొత్త ప్రభాకరరావు, శ్రీ గోరా, శ్రీమతి హేమలతా లవణం పాల్గొన్నారు.

పరిశ్రమలకు విద్యుత్ సరఫరా వెంటనే అభించేటట్లుచేయవలసిందిగా శ్రీప్రభాకరరావు కోరారు. బాపట్ల ప్రాంతాన్ని పరిశ్రమలలో వెనుకబడిన ప్రాంతంగా పరిగణింపవలసిందిగా శ్రీ ముప్పలనేని శేషగిరిరావు కోరారు.

తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ పి. యస్. కృష్ణన్ ఈ విధంగా తెలియచేశారు. 'కాలపరిమితి లేనిదే పరిశ్రమల స్థాపన చురుకుగా సాగదు. అందుకని రెండు నెలలు కానానే మా అధికార్లు మరలవచ్చి ఎంతవరకు పని సాగిందో చూస్తుంటారు. బాపట్లలో అభించిన ప్రోత్సాహాన్ని బట్టి రాష్ట్రంలో అన్నిచోట్ల ఇటువంటి సెమినార్లు జరిపి పరిశ్రమల పనిని పోత్సాహపరుస్తాము. జిల్లా స్థాయిలో కలెక్టరు అధ్యక్షులుగా ఏర్పడిన జిల్లా అభివృద్ధి కమిటీలు కూడా సహకరిస్తాయి.'' ఈ విస్తృత పరిశ్రమాభివృద్ధి పథకం జయంప్రదం కాగలదన్న విశ్వాసాన్ని శ్రీ కృష్ణన్ వ్యక్తం చేశారు.

బోరింగ్ చేసి మీ నీటి సరఫరా సమస్యను పరిష్కరించండి

అతి సమర్థమైన, తొందరలేని

Wasp®

డీపవెల్ ఇజెక్టో జెట్ పంపును అమర్చండి.

ముఖ్య లక్షణాలు:
- 50 మిల్లిమీటర్లు లేక ఎక్కువ నడిమి కొలతగల బోర్‌లకు సదుపాయమైనది.
- 65 మీ. లోతునుండి నీరు తోడి, భూమిపైన 45 మీ. వరకు ఎత్తగలదు.
- బావినుండి 100 మీ. దూరంలో కూడ అమర్చ వచ్చును.
- బావిలో కరిలే తాగాలు ఏవీ లేవు. మూసి వేయు నక్కరలేదు.

దాల కాలము తొందరలేకుండ పనిచేస్తుంది. ఎన్నికలలో, అపుడ్పులలో, పంపు నిర్వహణలో మా సహాయము తప్పక దొరుకుతుంది.

సంప్రదించండి:
వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

పి. బి. నెం.1514, 7-2-200/1, ఖైరతాబాద్, సికింద్రాబాద్, A.P

Deccaram-WS 144 ఇ

మీరు కారు నడపటం నేర్చుకొంటున్నారా? ఫైర్‌స్టోన్ మీకు సహాయపడగలదు.



ప్రతి డ్రైవర్లకు నిరాటంకంగా సూచనలుగల మా పుస్తకం కోసం వ్రాయండి. డ్రైవింగ్ చేయవచ్చును చేయవలసినది, చేయకూడనది అది మీకు తెలుపుతుంది. మీకు అధిక విశ్వాసాన్ని అది చేకూర్చగలదని మా నమ్మకం. ఇప్పటికే ఎలాగా మీకు తెలియవచ్చును, మీ కారుకు మంచి టైరులు సెట్ చేయటం మీ విశ్వాసపూర్వక డ్రైవింగ్‌కు మరొక అతి ముఖ్య అవసరం. 88 సంవత్సరములుగా పైగా ఫైర్‌స్టోన్ కొంటాయిలో దృఢమైన టైర్లు తయారు చేస్తోంది.

ఫైర్‌స్టోన్ టైర్లు ప్రత్యేకమైన త్రిదిశ-బాధ్యతనిర్మాణం కలిగియున్నాయి.—ట్రెడ్‌ను టైరుకు అమర్చుట, ప్రక్క భాగములను బలియ పరచుట మరియు కార్డ్ ప్రతి దానికి ఇన్సులేషన్ చేకూర్చుటకు ఇది ప్రత్యేక పద్ధతి.

మీ కారుకు దృఢమై విశ్వసనీయమైన టైరులను చేయుటకు తప్పక చూడండి—ఫైర్‌స్టోన్ టైర్లు.

"తిర్డ్ ఫర్ న్యూ డ్రైవర్స్ ప్రస్ ఫైర్‌స్టోన్" తెలుగులోకి, ఇంగ్లీషులోకి గల ఈ ఉపయోగకరమైన పుస్తకం ఉచిత ప్రతి కొరకు వ్రాయండి: ఫైర్‌స్టోన్ ఇండియా, పో.బా.నెం.197, బొంబాయి 400 001.

ఫైర్‌స్టోన్
దృఢమైన టైరు
భారతీయ రహదారి పరిస్థితులు కనుగుణంగా భారతదేశంలో తయారు చేయబడినవి.

KADEUS/FS-2

వైజాగ్, శ్రీకాకుళం, విజయవాడ ప్రాంతంలోని చక్కెర వ్యాధి గస్తులకు మహదవకాశం!

అన్నం, వంచదార నిషేధంలేదు

శ్రీ ఎస్. ఎం. కాద్రి ఈ నెల 15 సా. 4 గంటలవరకు మాత్రమే వైజాగ్ (హాలిడే ఇన్)లో వుంటారు. ఆ తరువాత ప్రోగ్రాము ఈదిగువనిచ్చుచున్నాము.

శ్రీకాకుళం: 16.6.74 నుండి 18.6.74వరకు బృందావన్‌లాడ్జి (మెయిన్‌రోడ్)

విజయవాడ: 19.6.74 ఉ. 9 గం. నుండి మోడరన్ కేఫ్ (గవర్నరుపేట)

చక్కెర వ్యాధి బాధితులకు కొద్దిరోజుల పాటుదయతోనే గుణం కనుపించగల వారి వంశపారంపర్యా వస్తున్న మహత్తర విధానములో నూతన జీవితమును, శక్తినిపొందండి.

ఆదివారముతోపాటే సంప్రదించు వేళలు ఉ: 9 నుండి 1 గంట, సా:4నుండి 7వరకు.

హెడ్డాఫీసు: యాకుత్‌పుర, హైదరాబాద్—500023. ఎం.ఎస్.పాషా, మేనేజరు.

మూలవ్యాధి బాధితులకు బాధ కలిగించే దురద మరియు నొప్పి నిమిషాల్లో శమనం

న్యూయార్క్: విజ్ఞాన శాస్త్ర పరిశోధన వల్ల ఒక గ్రాత్త నివారణ పద్ధతి కనుగొనబడింది. ఆపరేషన్ అవసరం లేకుండానే ఎండలో మూలవ్యాధి పీడితులకు అత్యంత ఆశ్చర్యకరమైన స్వస్థత కలిగింది. వైద్యుల పరిశీలన వల్ల ఈ విషయం రృవపడింది. బాధ మరియు దురద నుండి వెంటనే ఉపశమనం కలిగి మొలలు ముడుచుకుని పోయి మాసు పట్టటం గమనించబడింది. 10 నుండి 20 సంవత్సరాలుగా బాధ పడుతున్న రోగులు కూడ "ఇక ముందు మూలవ్యాధి సమస్య కాదు" అని చెబుతున్నారు!

ఈ అసాధారణ పద్ధతి ప్రిపరేషన్ హెచ్ అయింట్‌మెంట్ మొలలు ముడుచుకుపోయి, దురద, మంట నుండి శమనం కలిగించుటయేగాక మంట తగ్గించి, బాధ చేసి, బాధ లేకుండా పరిచరణమయేటట్లు చేస్తుంది.

మీ మందుల దుకాణాలలో ప్రిపరేషన్ హెచ్ (అప్లికేటర్ సహా) 50 గ్రా. లేక 30 గ్రా. ట్యూబ్ కొనండి.

మూలవ్యాధి గురించి విపరజ్ఞాత్మకమైన చిన్న పుస్తకం (25 పైసల తపాలా బిళ్లలను పంపి) ఒక ప్రతిని ఉచితంగా తెప్పించుకోండి. నేడే ఈ చిరునామాకు వ్రాయండి: డిపార్ట్‌మెంట్ TP-62 పోస్టు బాక్స్ నం. 10133, బొంబాయి-400 001 బి.ఆర్.

*Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

PRPH-62TSL

వస్త్ర ప్రపంచంలో నూతన శకాన్ని సృష్టించిన ఏకైక షోరూమ్!

శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్

బీసెంటురోడ్డు... గవర్నరుపేట... విజయవాడ-2.

నేడే ప్రథమ వార్షికోత్సవం

మా "శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్" ప్రారంభించి సంవత్సరం గడిచింది! మేము అందించిన అందమైన వెరైటీలను, అన్ని మిల్లుల వస్త్రాలను మీరు ఆదరించారు. మీ ఆదరాభిమానాలతో మేము నూతనోత్సాహాన్ని పుంజుకొని ఎప్పటికప్పుడు ఎన్నో సరికొత్త ఫ్యాషన్ వస్త్రాలను అందిస్తూ వచ్చాము. ఇప్పటి వరకూ మా కస్టమర్స్ చూపిన ఆదరణ, ప్రేమాభిమానాలు సహకారము మేమెన్నడూ మరిచిపోలేము. ముందు ముందు మీ అందరి అభిరుచులకు తగిన అందమైన వస్త్రాలను అందిస్తామని, మిమ్మల్ని అమితంగా ఆకర్షించే వెరైటీలు మీ అందరి అందుబాటులోకి తెస్తామని తెలియజేస్తున్నాము. ఇకముందు కూడా మా 'శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్'ను ఎప్పటివలె అభిమానంతో చూడాలని, చూస్తారని ఆశిస్తూ, మా ఖాతాదారులందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

PRAKASH ARTS VIJ-2